WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 45
శనివారం
19.10.2024

పలు వర్సిటీలకు
## కొత్త వీసీల నియామకం

- ఓయూ వీసీగా ఎం కుమార్
- తెలుగు వర్సిటీ వీసీగా నిత్యానందరావు
- ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్

02



ఒక్కో మహిళకు
# 2 లక్షల రుణం

మూసీ పునరావాస మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం రుణాలు అందజేసిం ది. 17 గ్రూపుల ద్వారా రూ.3.44 కోట్ల కు సంబంధించిన చెక్కులను 172 మంది మహిళలు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క మహిళలకు చెక్కులు అందజేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఒక ప్రాంతం నుంచి మరొక చోటుకు వెళ్లినప్పుడు కొంత కష్టంగా ఉంటుందని, కానీ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకో వాల్సిన అవసరం ఉందని అన్నారు.

**మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత**

**రూ.3.44కోట్ల నగదు చెక్కులు పంపిణీ**

**వారికి అండగా ఉంటామన్న మంత్రి మంత్రి సీతక్క**

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** మూసీ నది వరద ఉధృతి పెరిగితే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పటికే దేశంలో పలుచోట్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. పరిస రాలు పరిశుభ్రంగా ఉండాలని, మంచి వాతావరణంలో ప్రజలు జీవించాలని సీతక్క ఆకాంక్షించారు. మంచి గాలి, నీళ్లు దొరికే ప్రదేశంలో జీవనం సాగించాలన్నారు. ఒక తరం మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఇబ్బందుల్లో నివసించారని, రేపటి తరమైనా మంచి వాతావరణంలో బతికేలా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉ ందన్నారు. మహిళా గ్రూపులలో ఒక్కో మహిళలకు రూ. 2 లక్షల రుణాలు ఇస్తున్నామని చెప్పారు. దాంట్లో రూ. లక్షా 40 వేలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని, కేవలం రూ.60 వేలు మాత్రమే మహిళా సంఘాలు కట్టాల్సి ఉంటుందన్నారు.

మిగతా 2 లో

# సీఎం రేవంత్ కుర్చీకే ఎసరు

- హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడే ప్రశ్నార్థంగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలోనే కొందరు నేతలు సీఎం సీటు కోసం గోతికాడ నక్కలా ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. గ్రూప్ 1 అభ్యర్థుల గొడవ ఉద్రుతమై ప్రభుత్వం పడిపోవాలని కోరుకుంటున్నారని చెప్పారు.

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** గ్రూప్ 1 అభ్యర్థులు చేస్తున్న ఆందోళన పూర్తిగా న్యాయమైందేనని, వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగులపై లాఠీఛార్జ్ అమానుషమన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పటికీ నిరుద్యోగుల వద్దకు సామాన్య కార్యకర్తగా వెళ్లి అండగా ఉంటానని చెప్పారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం 29 జీవోను ఉపసంహరించుకుని, గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా నేతలతో కలిసి బండి సంజయ్ మాట్లాడుతూ

మిగతా 3 లో

## రేపా? ఎల్లుండా?

- రేవంత్‌రెడ్డి సవాలుకు మేం సిద్ధం
- మనమిద్దరమే వెళ్దాం
- రంగనాయకసాగర్ కట్ట మీద మాట్లాడుకుందాం
- మాజీ మంత్రి హరీశ్ రావు



03

ముందు డ్రైనేజీ సమస్య
## పరిష్కరించండి



మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి వ్యాఖ్య

04

స్కిల్ వర్సిటీకి
## ఆదానీ గ్రూప్ భారీ విరాళం




04

## ఆలయాలపై దాడులు జరుగుతున్నా చర్యలేవీ

కాంగ్రెస్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఈటెల

03




**కమీషన్ల కక్కుర్తి దారుల విమర్శలకు విలువ లేదు**



04

అపరిచితుడిలా
# రేవంత్ మాటలు

- మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం
- మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- మూసీలో వరదలు వచ్చినా.. నీళ్లునిలిచే ప్రసక్తే లేదు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్





గ్రూప్ -4 ఉద్యోగ
## అభ్యర్థులు ఆందోళన

అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** గాంధీ భవన్ వద్ద గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు.

## సుప్రీం కోర్టు ఇక లైవ్‌లో..

- సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం
- కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం
- ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు

భారత సర్వోన్నత న్యాయస్థానం మరో కీలక ముందడుగు వేసింది. మరికొద్దిరోజుల్లో సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్లల వాదనలు, తీర్పులను ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇవాళ యాప్ బీటా వెర్షన ను పరీ క్షించింది.

02




## గ్రూప్-1 అభ్యర్థులకు చుక్కెదురు

- యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్
- సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్
- వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్
- సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు



02




# సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

## కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం

## ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,అక్టోబర్18:** సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

# యదాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్

## సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్

## వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్

## సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు



**హైదరాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు.ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఒక్కో మహిళకు 2 లక్షల రుణం

- మూసీ పునరావాస మహిళా సంఘాలకు చేయూత
- రూ.3.44కోట్ల నగదు చెక్కులు పంపిణీ
- వారికి అండగా ఉంటామన్న మంత్రి మంత్రి సీతక్క



**హైదరాబాద్, అక్టోబర్ 18:** మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నీటిని త్రాగదగిన స్థాయికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాధిత మహిళలకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అందులో రూ. 1.40 లక్షలు సబ్సిడీగా ఉంటాయని, మిగిలిన రూ.60 వేలు మూడు సంవత్సరాల్లో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనుకోకుండా వరదలు వచ్చినప్పుడు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశం, అలాగే రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా అందించామని చెప్పారు. మూసీ రివర్ పరిరక్షణలో జిహెచ్ఎంసి అర్బన్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేశారని మంత్రి సీతక్క ప్రశంసించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కృషి మేరకు బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చడం ముఖ్య భూమిక పోషించినట్లు పేర్కొన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన జిహెచ్ఎంసి పాత్ర కీలకమని మంత్రి సీతక్క ప్రశంసించారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ... మలక్ పేట్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు పునరావస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె కాలనీలో 130 కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. మూసీ లో చాలా మంది బాధ పడ్డారని ఇప్పుడు ఏ బాధ ఉండదని తెలిపారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ. 3.44కోట్లను 172 మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మలక్ పేట్, కార్వాన్ శాసన సభ్యులు అహ్మద్ బిన్ బలాల, కౌసర్ మొహమందిన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ సి ఇ ఓ దివ్య దేవరాజ్, మూసీ జె ఎండీ గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, మూసీ ఈ డి, ఎస్.సి కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్టు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన

## అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 18:** గాంధీ భవన్ వద్ద గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు. కొందరు గ్రూప్ -2, గ్రూప్ -1 మెయిన్‌కు ఎంపిక అయిన వారిని గ్రూప్ 4 నుంచి వెంటనే అన్ లివింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద పోస్టులలో ఉన్న వారు అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. వారి పోస్టులు వచ్చి వెళ్లిన తర్వాత బ్యాక్ లాగ్‌లుగా ఉంచవద్దని.. దీని వల్ల వెనకున్న అభ్యర్థులు నష్టపోతారని వాపోయారు. రెండు వేల పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందని.. వెంటనే ప్రభుత్వం స్పందించాలని గ్రూప్ -4 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనతో గాంధీభవన్ వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వారిని నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా.. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయిన విషయం తెలిసిందే. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో (÷స్గ÷జీనిణజీనిజీ ఊతిణర అనీబీసబి) అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.





# మాజీ మంత్రి బంధువులపై కేసు

## మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు.. బిల్డింగ్ ఆక్రమించారని వ్యక్తి ఫిర్యాదు

హైదరాబాద్, అక్టోబర్ 18 : మాజీ మంత్రి బంధువులపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. తమ ప్రాపర్టీలో మాజీ మంత్రి బంధువులు అక్రమంగా వచ్చి ఉంటున్నారంటూ బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి బంధువులపై మియాపూర్‌లో ట్రెస్‌పాస్, చీటింగ్ కేసు నమోదు అయ్యింది. దండు లచ్చిరాజు అనే వ్యక్తికి మియాపూర్‌లో ఐదు అంతస్థుల ప్రాపర్టీ ఉంది. అయితే మాజీ మంత్రి బంధువులు అక్రమంగా ఆక్రమించుకుని అక్కడే ఉంటున్నారని సదరు బాధితుడు వాపోయాడు. తన్నీరు గౌతం, బోయినిపల్లి వెంకటేశ్వర రావు, గోని రాజకుమార్ గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతి, తన్నీరు పద్మజారావు తన ప్రాపర్టీని ఆక్రమించారని బాధితుడు దండులచ్చిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫాస్మో హాస్పిటాలిటీ సర్వీసెస్ పేరుతో ప్రామిసరీ నోటు తీసుకుని చీటింగ్‌కు పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్లాంక్ చెక్, బ్లాంక్ ప్రామిసరీనోటు తీసుకుని మరీ మాజీ మంత్రి బంధువులు చీటింగ్‌కు పాల్పడ్డారని.. తనకు తెలియకుండానే తన ఇంటిని అమ్మేశారని ఫిర్యాదు చేశారు. జంపన ప్రభావతి మీద లచ్చిరాజు ఆరోపణలు గుప్పించారు. తనకు వ్యతిరేకంగా ఇంజంక్షన్ ఆర్డర్ తెచ్చారని ఆరోపించారు. ఈ విషయంపై 2019 నుంచి లచ్చిరాజు పోరాడుతున్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు అయిన వాళ్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావుగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పలు యూనివర్సిటీలకు వీసీల నియామకం


- పలు యూనివర్సిటీలకు
- వీసీల నియామకం
- ఓయూ వీసీగా ఎం కుమార్
- తెలుగు వర్సిటీ వీసీగా నిత్యానందరావు
- ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్













**హైదరాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్‌లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 21తో విసిల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అన్ని యూనివర్శిటీలకు ఇన్‌చార్జ్ విసిలుగా ఐఎఎస్‌లు వ్యవహరిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటి, మహిళా యూనివర్శిటీ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 10 యూనివర్శిటీలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో సెర్చ్ కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దరఖాస్తులను పరిశీలించి ఒక్కో యూనివర్శిటీకి ముగ్గురి పేర్లను గవర్నర్‌కి సిఫారసు చేస్తాయి. పది విసి పోస్టులకు 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా నియమితులై విసిల్లో అనుభవం, కులాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాలమూరు యూనివర్శిటీ విసిగా జి.ఎస్. శ్రీనివాస్, కాకతీయ యూనివర్శిటీ విసిగా ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విసిగా ఎం. కుమార్, శాతవాహన వర్శిటీ విసిగా ఉమేష్ కుమార్‌తెలుగు వర్సిటీ విసిగా నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్శిటీ విసిగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్శిటీ విసిగా యాదగిరి రావు, జయశంకర్ వర్శిటీ విసిగా జానయ్య,శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టీకల్చర్ వర్శిటీ విసిగా రాజిరెడ్డిలు నియమితులయ్యారు. ప్రభుత్వ సూచనలతో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్‌చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేకసార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వసతి గృహాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. హాస్టల్స్‌లో సరైన భోజన సదుపాయం విద్యార్థులు అవస్థలు పడ్డ సందర్భాలు ఎన్నో. అంతేకాకుండా హాస్టల్స్‌లో విషపు పురుగులు తిరుగుతుండటంతో విద్యార్థులు మరింత భయాందోళనకు గురైన పరిస్థితులు ఉన్నాయి.అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# రేపు రమ్మంటావా? ఎల్లుండా?




- రేవంత్‌రెడ్డి సవాలుకు మేం సిద్ధం
- మనిద్దరమే కారులో వెళ్దాం
- రంగనాయకసాగర్ కట్ట మీద మాట్లాడుకుందాం
- మూసీపై ఆయన వ్యాఖ్యలు అర్థరహితం
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 18:** మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్‌అండ్‌ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్ళను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చా రన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విషవలయం లో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు. '

# పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

- మూసీ చుట్టూ ముఖ్యమంత్రి ప్రదక్షిణం
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 18 :** తెలంగాణ అభివృద్ధి, పాలన చేతకాకే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మూసీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పాలన చేతకాకే పనికిమాలిన మాటలు, పాగల్ పనులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు పరిపాలన, అభివృద్ధి చేయడం తెలియక మూసీ మురుగులో కాంగ్రెస్ పార్టీ పొర్లుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ నేతలు తమకు అంటిన మూసీ బురదను అందరికీ అందించాలని చూస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్టుతోనే హైదరాబాద్ అభివృద్ధి అవుతుందని చెప్పే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. మూసీ ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తలసరి ఆదాయంలో (పర్ క్యాపిటా) తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అయ్యింది. మూసీ ప్రాజెక్టులో రూ. 1.50 లక్షల కోట్లు దోచుకోకుండానే జీడీపీ అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానం సాధించింది. బిల్డర్లు, రియల్టర్లను బెదిరించకుండానే ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. మీ బడే భాయ్ మోదీ ఐటీఐఆర్ ని రద్దు చేసినా, తెలంగాణకు ఒక్క రూపాయి సహాయం చేయకపోయినా, ఐటీ ఎగుమతుల విషయంలో 2035 నాటికి చేరుకోవాల్సిన టార్గెట్‌ని 11 ఏళ్ల ముందేగానే 2023లో చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వానిది. దిల్లీకి డబ్బు సంచులు పంపకుండానే తెలంగాణ విత్తన భాండాగారమైంది. దేశంలోనే ధాన్య సిరిగా మారింది. పేదల కంట కన్నీరు లేకుండానే పారిస్, బొగొటా, మెక్సికో సిటీ, మోంటేరియల్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ సిటీ అవార్డును హైదరాబాద్ దక్కించుకుంది. మూసీ నదికి అటు ఇటు అభివృద్ధి, ఆకాశ హర్మ్యాలు కడుతున్నప్పుడు మరి ఫోర్త్ సిటీ ఎందుకు?. మూసీ పక్కన పెట్టుబడి పెట్టేందుకు ఫోర్ బ్రదర్స్ మనీ స్పిన్నింగ్ కోసమా?. ఫ్యూచర్ సిటీ అని పొంకణాలు ఎందుకు ?. కుర్చీలో కూర్చుంటేనో, సమావేశాల్లో తల కిందకీ మీదకీ తిప్పితేనో అభివృద్ధి జరగదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా అంటూ ప్రభుత్వ బడి పిల్లల పరువు తీయకు. కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అద్భుతమైన ఇంగ్లీష్ మాట్లాడతారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు.

# రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు

## హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త
## కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్, అక్టోబర్ 18 :** సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు.. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి.. అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. 'రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్‌కు తేడా ఏంటీ' అని బండి సంజయ్ ప్రశ్నించారు. 15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి.. 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్‌కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్‌లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగర్‌కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు' అని బండి సంజయ్ అన్నారు.

# కుల గణనకు మద్దతు ఇవ్వండి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరిన జాజుల

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** కుల గణనకు మద్దతు ఇవ్వాలని కిషన్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు చేరుకొని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు కులగణన అంశాన్ని వివరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీల సమగ్ర కుల గణన, రిజర్వేషన్ల పెంపుకు సహకరించి, మద్దతు తెలపాలని కిషన్ రెడ్డిని కలవడం జరిగిందని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో సమగ్ర కుల గణన చేపడతామని హామి ఇచ్చారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారని, బీసీల సమగ్ర విచారణ జరపాలని అనేక పోరాటాలు చేశాం, హై కోర్టు కు సైతం వెళ్ళడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా..'కోర్టు కూడా మూడు నెలల్లో సమగ్ర బీసీ కుల గణన జరపాలని చెప్పింది. రిజర్వేషన్లు తేల్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని హై కోర్టు చెప్పడం జరిగింది. హై కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర కుల గణన కోసం బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. కుల గణన కోసం ప్రభుత్వం జీవో 18 ని విడుదల చేయడం జరిగింది. బీసీ సమగ్ర కుల గణన, రిజర్వేషన్లపై సవివరంగా కిషన్ రెడ్డికి చెప్పడం జరిగింది. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు, సంపూర్ణ మద్దతు అందిస్తామని చెప్పడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో కుల గణన జరగాల్సిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిందే.

# యాదగిరిగుట్టలో సౌకర్యాలు మెరుగు

## మంత్రి కొండా సురేఖ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆలయంలో 14చోట్ల మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. 47 చోట్ల టాయిలెట్స్ నిర్మించినట్లు చెప్పారు. విష్ణు పుష్కరిణీ గుండాన్ని ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డ తల్లులకు ప్రత్యేక లాంజ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యం కల్పించామని చెప్పారు. రూ. 15కోట్లతో దాతల సహాయంతో అన్నదాన సత్రం నిర్మించామని మంత్రి కొండా సురేఖ అన్నారు. 60కిలోల బంగారు తాపడంతో రాజగోపురం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. లడ్డూ నాణ్యతలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. భద్రాద్రి అభివృద్ధి కోసం కొత్త మాస్టర్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. రూ. 3కోట్లతో జానకి సదనం నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన 24సేవలు ఆన్ లైన్?లో అందిస్తున్నామని ప్రకటించారు. వేములవాడ దేవస్థానానికి చెందిన 850కోడెలను రైతులకు అందించినట్లు మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీటీడీఏకు ప్రభుత్వం రూ. 70 కోట్లు విడుదల చేసిందని ప్రకటించారు. వెండి పల్లకీలు, బంగారు తాపడం రాజగోపురం నిర్మించాలని నిర్ణయించామన్నారు. రూ.110కోట్లతో బాసర ఆలయ పునర్నిర్మాణం చేస్తామన్నారు. అందుకోసం మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధమైందని అన్నారు.




# ఆలయాలపై దాడులు జరుగుతున్నా చర్యలేవీ

## కాంగ్రెస్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఈటెల

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** గత నెల రోజులలో.. తెలంగాణాలో 6 హిందూ దేవాలయాలపై దాడులు జరగడంపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా అని అన్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటన్నారు. సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రాహాన్ని ధ్వంసం చేసిన వాడు, చావు దెబ్బలు తిని అరెస్ట్ అయిన తరువాత కూడా ఏమి మారకుండా హాస్పిటల్ లో నుండి సోషల్ మీడియాలో విద్వేష పూరిత పోస్టులు పెట్టగలిగిండు అంటే.. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందొ అర్థం అవుతుందని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్ పై ఈటెల రాజేందర్ విమర్శలు గుప్పించారు. ప్రజల దృష్టిలో.. హిందూ సమాజానికి ఈ ప్రభుత్వం రక్షణ ఇవ్వగలదనే నమ్మకం కోల్పోయిందని అన్నారు. ఈ మతోన్మాద దాడులకు, ప్రభుత్వ చేతగానితనానికి నిరసనగా ప్రజలు సికింద్రాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈటెల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తోణం ఆలయ విధ్వంసలకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.



# జానీ మాస్టార్ మంచి వాడు

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** జానీ మాస్టార్ మంచివాడని మరో లేడీ కొరియోగ్రాఫర్ అనీ మాస్టర్ కితాబునిచ్చారు. అతను నిర్దోషి అని తేలితే పరిస్థితి ఏంటని కూడా ప్రశ్నించారు. తనకు తెలిసి జానీ ఎలాంటి తప్పు చేసే మనిషి కాదన్నారు. మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణలపై కొరియోగ్రాఫర్ అని మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో అని మాస్టర్ మాట్లాడుతూ... జానీపై కేసు పెట్టడంతో తాను షాక్‌కు గురైనట్లు తెలిపారు. నేషనల్ అవార్డ్ క్యాన్సిల్ అవటం బాధించిందన్నారు. అది తెలుగు టెక్నిషియన్ కి ఇచ్చిన పురస్కారమన్నారు. జానీ తప్పు చేసినట్లు ప్రూవ్ కాలేదని.. తాను జానీ దగ్గర రెండు సంవత్సరాలు వర్క్ చేసినట్లు చెప్పారు. జానీ మంచివారు.. ఎందుకో వారిపై ఆరోపణలు రావటం బాధాకారం.. తప్పు జరిగితే శిక్ష పడాలి.. కానీ జానీ నిరపరాధి అని తెలితే ఏంటి..!! లేడి కొరియోగ్రాఫర్‌గా చెబుతున్నా.. ఈ ఫీల్డ్‌లో ఎంతో కష్టపడాలి. కెరీర్‌లో ఎప్పుడు నాకు కాస్టింగ్ కౌచ్ అనేది ఎదురు కాలేదు. విక్టిమ్ కొన్ని రోజుల వరకు జానీని దేవుడు అని చెప్పింది.. విక్టిమ్ జానీ మాస్టర్ వద్ద వర్క్ చేసేటప్పుడు హ్యాపీగా ఉండేది. కానీ సడెన్‌గా ఆరోపణలు చేయటాన్ని ఎలా చూడాలని అన్నారు. 'జానీ నాకు గురువు.. ఆయన ఇలా జైలులో ఉండటం ఏ మాత్రం కరెక్ట్ కాదనిపిస్తోంది.. అమ్మాయి విషయం కాబట్టి సెన్సిటివ్ విషయం కాబట్టి.. ఎవరు మాట్లాడలేకపోతున్నారు? జానీపై ఇండస్ట్రీలోనే కుట్ర పన్నారనే విషయంపై నేను మాట్లాడలేను.. ఏ యూనియన్‌లోనైనా ఇష్యూస్ ఉంటాయి. గతంలో విక్టిమ్‌కు డాన్స్ యూనియన్ కార్డ్ కోసం జానీ మాస్టర్ వైఫ్ గట్టిగా అడిగారు.. విక్టిమ్‌కు కార్డ్ ఇవ్వాలంటే రూల్స్ రెగ్యులేషన్స్ ఫాలో కావాలి.. కానీ జానీ అధ్యక్షుడిగా ఆమె కార్డ్ ఇవ్వకుండా తొక్కి పెట్టారనటం తప్పు. విక్టిమ్ గతంలో నాతో తనకు హీరోయిన్ అవ్వాలని ఉందని చెప్పింది.. ముందు నువ్వు మంచి డాన్సర్ అవ్వమని చెప్పాను. జానీ కేసు జడ్జిమెంట్ కోసం అందరం వెయిటింగ్‌లో ఉన్నాము' అని కొరియోగ్రాఫర్ అని మాస్టర్ చెప్పుకొచ్చారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



# ఉపాధి రంగాలను బలోపేతం చేయాలి!

తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్నాయి. స్కిల్ లేకపోవడం వల్లనే అని తెలంగాణ సిఎం రేవంత్ ఇటీవలే ప్రకటించి, స్కిల్ వర్సిటీకి పునాది వేశారు. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా రాణిస్తారు. అది ఓ పక్క జరుగుతుండగానే ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇచ్చేలా చేయాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా యుద్దప్రాతిపదికన సాగాలి. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలి. ఎందుకంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి నిరుద్యోగుల్లో ఆశ పెరిగింది. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ త్వరలో అమెరికా వెళ్లనున్నారు. పారిశ్రామక వేత్తలకు చంద్రబాబ కూడా రెడ్ కార్పెట్ పరిచారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఎపుడో వచ్చింది. ప్రభుత్వ ఖజానాలో కొంత ప్రైవేటుకు ఇచ్చి ప్రభుత్వ రంగ బ్యాంకుల చేత రుణాలు ఇప్పించిన తరువాత ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు ఎవరికి అందుబాటులో ఉన్నాయి? ఎవరి మీద భారాలు పడుతున్నాయన్నది ఆలోచించాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు ఉండరాదు. ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. కోల్‌కొతా-చెన్నరు రహదారి పక్కన తమిళనాడు సరిహద్దులో ఉన్న పేరు మోసిన ఎస్.ఇ.జెడ్.లో భూములు కోల్పోయిన రైతులు గతిలేక ఎస్.ఇ.జెడ్ భూమ-ుల్లోకి గొడ్లు రాకుండా చూసుకునే కూలీలుగా మారడానికి కూడా సిద్ధపడుతున్నారు. గంగవరం పోర్టులాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు ఏమవుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పడివున్నారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్ లో ఉన్న ఒక కంపెనీలో భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు చెందిన 70 శాతం మంది కార్మికులుగా చేరారు. కానీ 12 సంవత్సరాల తర్వాత కూడా కంపెనీ వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వలేదు. కంపెనీ చేసిన ఆర్థిక తప్పిదానికి ప్రస్తుతం మూతపడింది. భూములు ఇచ్చిన కార్మికుల రెక్కలు ముక్కలయ్యాయి.ప్రజల భాగస్వామ్యం ఉన్నా ఏమీ మెరుగ్గా ఒరగబెడుతుందో ప్రభుత్వం చెప్పాలి. నిజంగా చెప్పాలంటే ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. యూనియన్లు పెట్టుకోనివ్వటం లేదు. అలా ముందుకు వచ్చిన వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. ప్రైవేట్ పరిశ్రమల్లో గుర్తింపు ఎన్నికలు మూలపడ్డాయి. తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని అర్థం చేసుకోవాలి. నీస వేతన చట్టం ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి కార్మికులు వేతనాలు పెంచాలి. ఆయా కంపెఈల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. అదానీ పోర్టులో కూడా ఇదే పరిస్థితి. కార్మికులను కదలకుండా చేయటానికి పోర్టుల్లో, ఎస్.ఇ.జెడ్ లలో పోలీసు స్టేషన్లు వచ్చాయి. యూనియన్లకు ప్రవేశం లేదు. విడివిడిగా ఉండే ప్రైవేట్ పరిశ్రమలన్నింటిలో కూడా ఇదే పరిస్థితి. అంటే భూములతో పాటు అన్ని వసతులు కల్పిస్తే లాభపడుతున్నది కేవలం పరిశ్రమల యజమానులే తప్ప ప్రజలు కాదని ప్రభుత్వాలు గుర్తించాలి. ఇలాంటి పరిస్థితులు కల్పించే కంపెనీలను దగ్గరకు రాకుండా చూడాలి. ప్రభుత్వమైనా ఆ పథకం ఇస్తాం, ఈ పథకం ఇస్తామని మభ్యపెడుతున్నాయి తప్పిస్తే కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉదద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. పెత్తందార్లను తయారు చేసి ప్రజలను వెట్టి చాకీరీ చేయించుకోవడానికి కాదని ప్రభుత్వాలు గుర్తించాలి. అలాంటి వారి కోసం రైతులు ఎందుకు భూములు త్యాగం చేయాలి. ఎందుకు కూలీలుగా మారాలి అన్నది గుర్తించాలి. అలాకాకుండా భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. పర్యావరణం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అలా చేస్తేనే ఉపాధి ఉద్యోగ రంగాలు బలపడతాయని గుర్తించాలి.

# అపరిచితుడిలా రేవంత్ మాటలు

- మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం
- మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- మూసీలో వరదలు వచ్చినా..నీళ్లునిలిచే ప్రసక్తే లేదు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్




**హైదరాబాద్,అక్టోబర్18 :** మూసీ సుందరీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతూ.. అపరిచితుడిలాగా మారిపోయాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మూసీ సుందరీకరణ చేస్తాం అని మొట్టమొదట చెప్పిందే రేవంత్ రెడ్డి.. కానీ నిన్న ప్రెస్ మీట్లో అసలు సుందరీకరణ మాట ఎక్కడి నుంచి వచ్చిందని అంటున్నాడని కేటీఆర్ ÷ర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో మూసీపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక రోజు సుందరీకరణ అంటాడు.. మరొక రోజు ప్రక్షాళన అంటాడు.. మరో రోజు పునరుజ్జీవం అంటాడు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ అనే మాట మొట్టమొదటు వాడింది రేవంత్ రెడ్డి. గోపన్‌పల్లిలో మాట్లాడుతూ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పారు. కానీ ఇవాళ ఆయన ఒక అపరిచితుడిలా మారారు. ఆయన నోట్లో నుంచి అబద్దాలు వస్తున్నాయి. లక్షన్నర కోట్లు ఎవరు అన్నారని అంటుండు. నల్లగొండకు మంచినీళ్లు ఇస్తుంటే మీకు మనసున పడుతలేదా అంటున్నాడు. నల్లగొండ జిల్లా ప్రజలను రెచ్చగొడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళన ఇష్టం లేదని మీరంటే ఖర్చు పెట్టిన రూ. 140 కోట్లు నా ఆస్తి అమ్మైన కడుతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రేవంత్ రెడ్డి అఫిడవిట్‌లో ఏమో రూ. 30 కోట్లే తన ఆస్తి అని చూపించాడు. మరి రూ. 140 కోట్లు తమ్ముడి స్వచ్ బయో కంపెనీ నుండి తేస్తాడా, బావమరిది అమృత్ కంపెనీ నుండి అమృతం ఏమైనా జుర్రుతాడా? అని కేటీఆర్ విమర్శించారు. మూసీ మురికి కూపంగా మారిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా.. మూసీని మురికి కూపంగా మార్చింది కచ్చితంగా గత పాలకులే.. అందులో సింహభాగం కాంగ్రెస్ ప్రభుత్వానిది అయితే.. కొద్దిభాగం టీడీపీ ప్రభుత్వానికి కూడా దక్కుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మూసీ స్టోరీ ఏంటని ఆలోచిస్తే.. మూసీ నది కృష్ణానదికి ఉపనది. పైన అనంతగిరి కొండల్లో ముచ్‌కుంద వద్ద మూసీ ఉద్భవించింది. 267 కి.మీ. ప్రయాణం చేసి హైదరాబాద్ నగరం మీదుగా వాడపల్లి వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. 1591లో కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని మూసీ తీరాన నిర్మించారు. రెండు నదులుగా మూసా ఈసాగా ప్రారంభమై.. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద మూసీ నదిగా ఏర్పడుతాయి. గతంలో ఈ నదిని ముచ్‌కుంద అని కూడా పిలిచేవారు. 1908లో మూసీలో ఒక భయంకరమైన వరద వచ్చింది. కుంభవృష్టి లాంటి వర్షం పడడం కారణంగా అతి పెద్ద వరద సంభవించి 15 వేల మంది మరణించారు. చాలా మంది ఇబ్బంది పడ్డారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ ప్రజలను వరద నుంచి కాపాడాలని చెప్పి.. నాటి ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిచి చర్చించారు. నాడు ఆయన డిజైన్ చేసింది ఉస్మాన్ సాగర్(గండిపేట) 1920లో పూర్తయింది, హిమాయాత్ సాగర్ 1927లో పూర్తయింది. ఈ రెండింటి రిజర్వాయర్ల వెనుక ఒక ఉద్దేశం ఉంది. ఒకటి హైదరాబాద్ ప్రజలకు మంచినీరు అందించడం, రెండోది భారీగా వరదలు వచ్చిన వాటిని ఆపేందుకు, హైదరాబాద్‌లో ఆవాసాలు మునగకుండా, ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా.. రక్షణ కవచం లాగా ఉండాలనే ఉద్దేశంతో ఈ రెండు రిజర్వాయర్లు నిర్మించారు. ఆ తర్వాత 95 ఏండ్ల పాటు మూసీలో ఏ ప్రభుత్వం గొప్పగా పని చేసింది లేదు అని కేటీఆర్ తెలిపారు. మూసీకి ఒక ప్రత్యేకత ఉంది. పశ్చిమం నుంచి తూర్పు వైపునకు ప్రవహిస్తోంది. పశ్చిమాన ఉండే మంచిరేవుల వద్ద తీసుకుంటే.. ఈస్ట్‌లో ఉండే ఓఆర్ఆర్ దాకా 57.5 కిలోమీటర్లలో 84 మీటర్ల కిందకు ఫాస్ట్‌గా ప్రవహిస్తుంది. ఇది ప్రకృతి ప్రసాదించిన వరంగా చెప్పొచ్చు. వరద వేగంగా కిందకు జాలువారుతుంది. రెండోది గతంలో ఉన్న ఎంసీహెచ్, 2007-08లో ఏర్పడ్డ జీహెచ్ఎంసీ కానీ.. ఈ పరిధి తీసుకుంటే 90 శాతం రెయిన్ వాటర్, 90 శాతం సీవరేజ్ కానీ గ్రావిటీ ద్వారా మూసీలోకి వస్తుంది. 54 ప్రధాన నాలాలు ఉన్నాయి. అవన్నీ కూడా 90 శాతానికి పైగా గ్రావిటీ రూపంలో ఉన్నాయి. నాచారం, జీడిమెట్ల, బాలానగర్, మల్లాపూర్ నుంచి కొన్ని వ్యర్థాలు 90 శాతానికి పైగా మూసీలో కలుస్తున్నాయి. మూసీలో ఒక్క చుక్క నీరు వదిలినా నిల్వదు.. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తినా జరజర నీరు కిందకు పోతోంది. అలా మోక్షగుండం విశ్వేశ్వరయ్య రిజర్వాయర్లను ప్లాన్ చేశారు. ఎలాంటి ఉపద్రవం లేకుండా బ్యాలెన్సింగ్‌గా రూపొందించారు. ప్రాణ నష్టం లేకుండా కాపాడుకోవచ్చు అని చాలా ముందు చూపుతో మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఈ రెండు రిజర్వాయర్లను కట్టించారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రిపోర్టు తెప్పించుకున్నాం. మూసీ మురికికూపంగా మారింది. బీవోడీ, సీవోడీ ఈ రెండింటిలో కూడా మూసీ ప్రమాదభరితమైన స్థాయిలో ఉందని రిపోర్టులో చెప్పారు. 2016 దాకా మున్సిపల్ మినిస్టర్‌గా కేసీఆర్ ఉన్నారు. ఆ తర్వాత నేను మున్సిపల్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాను. కేసీఆర్ మార్గదర్శకత్వంలో అక్కడ ఉండే పరిస్థితులను అధ్యయనం చేసి పునరుజ్జీవం, సుందరీకరణ చేసే విధంగా సంకల్పించాం అని కేటీఆర్ తెలిపారు.



# బండి సంజయ్‌తో గ్రూప్-1 అభ్యర్థుల భేటీ

## తమకు అండగా నిలవాలని వినతి

**కరీంనగర్, అక్టోబర్ 18 :** గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఆందోళనకు దిగిన అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అభ్యర్థులు పలువురు కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసానికి వెళ్లి కలుసుకున్నారు. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయడంలో తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ అభ్యర్థుల ఆందోళనకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని బండి సంజయ్ అన్నారు. న్యాయం కోరితే రక్తం కళ్లజూస్తారా అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు జీవో 29 గొడ్డలి పెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రూప్ ? 1 అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ - 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అశోక్ నగర్ నుంచి ఉద్యమం తెలంగాణ అంతా వ్యాపిస్తుందని హెచ్చరించారు. సమస్య తీవ్రం కాకముందే ప్రభుత్వం దిగిరావాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం అదేశాల మేరకు అశోక్ నగర్ వెళ్లి గ్రూప్-1 అభ్యర్థులను కలుసుకుంటానని చెప్పారు.

# బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు

## 5కోట్లు డిమాండ్ చేస్తూ పోలీసులకు మెసేజ్
## అప్రమత్తం అయిన పోలీసులు..మెసేజ్‌పై ఆరా

**ముంబై, అక్టోబర్ 18:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ అగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్ ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే ఇటీవల హత్యకు గురైన మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక,



అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలాఉండగా.. సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ గతవారం దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా.. ముగ్గురు దుండగులు సిద్ధిఖీపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది.

# పంజాబ్ సరిహద్దుల్లో ఆర్డిఎక్స్ స్వాధీనం

## డ్రోన్ ద్వారా జారవిడిచన పాకిస్తాన్

**చంఢీఘడ్,అక్టోబర్ 18 :** పంజాబ్‌లోని ఫజిల్కాలోని సరిహద్దు గ్రామంలో పాకిస్తాన్ నుండి డ్రోన్ ద్వారా జారవిడిచినట్లు అనుమానిస్తున్న కిలో ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాలను సరిహద్దు భద్రతా దళం గురువారం స్వాధీనం చేసుకుంది. బహదుర్కే పోస్ట్ సమీపంలో దొరికిన సరుకులో ఇన్‌స్ట్రక్షన్ మాన్యువల్‌తో పాటు డిటోనేటర్ కూడా ఉందని బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. పంజాబ్‌లో పంచాయతీ ఎన్నికలకు దారితీసిన వారంలో భారత్‌లోకి మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న 10 పాకిస్థానీ డ్రోన్‌లు, 16 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకోవడంతో అంతర్జాతీయ సరిహద్దులో డ్రోన్ కార్యకలాపాలు పెరిగాయని బిఎస్ఎఫ్ అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. అక్టోబర్ 15న పంచాయతీ ఎన్నికలు జరిగాయి.

# కమీషన్ల కక్కుర్తి దారుల విమర్శలకు విలువ లేదు

## ఎంపి చామల



**హైదరాబాద్, అక్టోబర్ 18 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం కమీషన్లకు అలవాటు పడినవారు అలానే ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భారాస రూ.7లక్షల కోట్ల అప్పు చేసిందని.. ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. మూసీ సుందరీకరణపై వాస్తవాలను కప్పిపుచ్చి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు భారాస నేతలు సమాధానం ఇవ్వడం లేదన్నారు.

# ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

## మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టం చేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిపి సేవరేజ్ లైన్‌ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. 'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం.. రూ.25వేలు ఇస్తాం.. ఖాళీ చేయమనడం న్యాయం కాదని హితవు పలికారు. స్థానిక ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చని సూచించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పత్రాల పంపిణీ



**వారధి న్యూస్, బాన్సువాడ:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హక్కు పత్రాలను అందించారు. బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఈ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బీర్కూర్ తహసిల్దార్ లత, మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## కాలనీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

**వారధి న్యూస్, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో, శుక్రవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిశారు. ఈ సమావేశంలో, కాలనీలలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా, వివిధ కారణాల వల్ల సగంలో నిలిచిపోయిన ట్రంక్ లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రెండు విడతలుగా రూ.3.5 కోట్లను మంజూరు చేయించి, రెండు వంసలుగా భూగర్గ డ్రైనేజీ పైపులు వేయించడం జరిగిందన్నారు. కొన్ని చోట్ల వ్యవసాయ భూములు ఉండటంతో పనులు పూర్తి కాలేదని చెప్పారు. భూయజమానులను పిలిచి మాట్లాడి, ట్రంక్ లైన్ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని హామీనిచ్చారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఇప్పటికే 5 కోట్ల నిధులతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి ఉండగా, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్ గౌడ్, యువజన అధ్యక్షులు రాఘవేంద్రారావు, పలు కాలనీల అధ్యక్షులు మనోజ్ కుమార్, కృష్ణ, శ్రీశైలం, రమేష్, రాజుగౌడ్, నర్సిరెడ్డి, లక్ష్మీపతి, యాదిరెడ్డి, రాంబాబు నాయక్, సూర్య నాయక్, శశి పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**వారధి న్యూస్, వనపర్తి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిపిఎస్‌సి) ద్వారా నిర్వహించబోయే గ్రూప్ 3 పరీక్షలకు వనపర్తి జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి, కలెక్టర్లకు గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. నవంబర్ 17 న ఉదయం, మధ్యాహ్నం, అలాగే నవంబర్ 18 న ఉదయం జరిగే పరీక్షలకు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, సంచిత్ గంగ్వార్, వనపర్తి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 8664 మంది అభ్యర్థులకు సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు 31 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. అంతేకాక, అన్ని పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా టి.ఎస్.పి.ఎస్.సి. రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్, సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసై అనిల్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వ సేవా పతకం



**వారధి న్యూస్, ఎల్బీనగర్:** సీ.ఎన్.డబ్ల్యూ.బీ.డీ టీమ్ గోషామహల్ లో పనిచేస్తున్న లఫ ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ కు కేంద్ర ప్రభుత్వం సేవా పతకం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు అనిల్ కుమార్ ను అభినందించారు. పోలీసు శాఖలో విశేషమైన సేవలు అందించినందుకు ఆయనకు ఈ సేవా పురస్కారం లభించిందని పేర్కొన్నారు. అనిల్ కుమార్ యొక్క కృషి, నిబద్ధత, మరియు సేవలు పోలీసు విభాగంలో ఆదర్శంగా నిలిచాయి.



## అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని కూల్చివేత

**వారధి న్యూస్, భువనగిరి:** మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని శుక్రవారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి మాట్లాడుతూ, భువనగిరి పట్టణంలోని తాత నగర్ 12వ వార్డులో ఉన్న ఇండియన్ గ్యాస్ ఆఫీస్ సమీపంలో, సర్వే నం. 1065/, ప్లాట్ నం.15/1లో 216 గజాల్లో అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేసిన నక్కల పద్మావతి ఆంజనేయులు నిర్మాణాల ను కూల్చివేయబడిందన్నారు. అంతేకాక, పట్టణ ప్రజలందరిని ఉద్దేశించి మాట్లాడు తూ, భవన నిర్మాణం కోసం అనుమతులు పొందకుండా ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

## పల్లె క్రీడాకారుల నైపుణ్యానికి ప్రోత్సాహం

### సియం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్




**వారధి న్యూస్,వనపర్తి:** పల్లె క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి, వారిని ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలిపేందుకు సి.యం. కప్ క్రీడలు దోహదపడతాయని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ అన్నారు. నవంబర్ మాసంలో ప్రారంభం కానున్న సి.యం. కప్ క్రీడా జ్యోతి ర్యాలీ శుక్రవారం వనపర్తి జిల్లాలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి ప్రారంభమైంది. ఈ ర్యాలీకి అదనపు కలెక్టర్ జ్యోతి ఇన్చార్జి రతన్ కుమార్ బోస్ నుండి కాగడా అందుకుని ర్యాలీలో ముందు నడిచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ, నవంబర్ మొదటి వారంలో సి.యం. కప్ క్రీడలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించబడుతాయని, ఈ స్థాయిలలో గెలుపొందిన క్రీడాకారులతో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలు జరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి, వారిని ప్రపంచ స్థాయి విజేతలుగా తయారు చేయడంలో ఈ క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. డిఎస్పీ వేంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు. సి.యం. కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ర్యాలీ ఇన్చార్జిలు గోకుల్, రతన్ కుమార్ బోస్, మధు, పి.ఈ.టి సురేందర్ తో పాటు, క్రీడాకారులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో యువతి మృతి

**వారధి న్యూస్, కుషాయిగూడ:** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ యువతి మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ అంజయ్య కథనం ప్రకారం, మేడిపల్లి లో నివసించే ఆకుల నికిత (22) కు ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు చాతి నొప్పి రావడంతో ఆమె కుటుంబ సభ్యులు శ్రీకర్ రాఘవేంద్ర హాస్పిటల్ కు తీసుకువచ్చారు. అక్కడ పరీక్షించిన వైద్యులు, ఆమె గుండె రక్తనాళాలు మూసుకుపోవడంతో శస్త్రచికిత్స (స్టంట్స్) అవసరమని సూచించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో నికితకు వైద్య సేవలు అందించారు. ఈ క్రమంలో, గురువారం సాయంత్రం 4.30 గంటలకు నికిత మృతిచెందిందని వైద్యులు ప్రకటించారు. నికిత మృతి వెనుక వైద్యుల నిర్లక్ష్యం ఉందని ఆరోపిస్తూ, ఆమె కుటుంబ సభ్యులు మరియు బంధువులు ఆందోళనకు దిగారు. దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమాచారం తెలిసిన పోలీసులు అక్కడ చేరుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు చేపట్టారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## ధాన్యం కొనుగోలుకు పక్కా ప్రణాళికలు సిద్ధం

### అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వారధి న్యూస్, వనపర్తి:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తో కలిసి పాల్గొని వరి ధాన్యం కొనుగోలు ప్రణాళికలను, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను వివరించారు. వనపర్తి జిల్లాలో 297 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఈ సీజన్ లో 4 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వరి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320 మరియు సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర చెల్లిస్తామని పేర్కొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### చట్టాలపై అవగాహన కలిగిస్తున్న డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య




**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చిట్యాల గ్రామ పరిధిలోని చేయూత అనాధ శ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు" అని, విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. విద్యా హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, లక్ష్యం పెట్టుకుని ఆ లక్ష్య సాధన కోసం శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. అసిస్టెంట్ లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లలకు చదువు తప్పనిసరి అని, వారు పనులలో కాకుండా పాఠశాలలో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే. రేణుక, వై. శోభారాణి, ప్రవీణ్ కుమార్, చేయూత అనాధ శ్రమం విద్యార్థులు, లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

### బిజెపి నేత తొడుపునూరి వెంకటేశం

**వారధి న్యూస్, సిద్దిపేట:** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తోడుపునూరి వెంకటేశం తెలిపారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు, శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని శివాజినగర్, భారత్ నగర్, ఎన్సాన్ పల్లి రోడ్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ, రోజు రోజుకు బిజెపి సభ్యత్వానికి అనూహ్య స్పందన లభిస్తున్నట్టు చెప్పారు. యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి రావడంతో, ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపుగా దూసుకుపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు వెంకట్ పుల్లూరి, లక్కరసు కృష్ణ, బోదాసు కనకరాజు, తాటోజీ వేణు తదితరులు పాల్గొన్నారు.


## బీసీ కార్పొరేషన్ రుణాలు అందించాలి

### బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి



**వారధి న్యూస్:** నాగర్ కర్నూలు బ్యూరో: బ్యాంకులకు సంబంధం లేకుండా లబ్ధిదారులకు ఇవ్వాలని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ కార్పొరేషన్ రుణాల గురించి చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనూ తన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా బీసీలకు కార్పొరేషన్ రుణాలు ఏర్పాటు చేయలేదని, కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించి కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు అయితే గత ప్రభుత్వం 200 కోట్లు కేటాయించి అవి లబ్ధిదారులకు ఇవ్వకుండా ఖాళీ చేశారని అన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు అందించి వారు ఆర్థికంగా ఎదిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నవి త్వరితగతిన వారికి విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించే బీసీ గణన ప్రభుత్వం పక్షపాతంగా నిర్వహించాలని బీసీలకు ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేసే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రాష్ట్రంలో నిలిపి వేసే వరకు పోరాటాలు చేస్తామని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల గణనతో పాటు రాష్ట్రంలోని విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిగతులపై శాస్త్రీయంగా సంపూర్ణ సమాచారం లభ్యమవుతుందని అన్నారు. బీసీ గణనల్లోపక్షపాతం చూపిస్తే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్. గౌడుగు రాజు, శంకర్, మౌలానా, శ్రీనివాస్, జనార్ధన్, మల్లేష్, విజయ భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉదయం నవాబుపేట మండల కేంద్రం 1.వ వార్డు కొమ్ము రామస్వామి తల్లి కొమ్ము చెన్నమ్మ అనారోగ్య కారణాలవల్ల స్వర్గస్తులైనారు ,వారి అంత్యక్రియలకు గాను జెకె ట్రస్టు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందిం చడం జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూ రాలని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ చైర్మన్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి నరసింహ చారి మరియు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు పుట్టి మహేష్ కుమార్, జోగు శేషు, జోగు చందు, మల్లెపాకు రమేష్ , దొమ్మ రంగయ్య మల్లెపాక నరసింహులు కొమ్ము అంజయ్య మల్లెపాక కృష్ణయ్య మల్లెపాగు అంజయ్య పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ



**వారధి న్యూస్,పెబ్బేరు:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల డ్రై డే ఫ్రైడే మరియు సీసనల్ వ్యాదుల పైన అవగాహన కార్యక్రమాని పురపాలక సంఘం లోని 3వ వార్డు లో నిర్వహించారు. సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ వార్డులో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొవాలని వీధి ప్రజలకు తెలిపారు. జ్వరం వస్తే వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం లో వైస్ ఛైర్మన్ కర్రె స్వామి, 3 వ వార్డు కౌన్సిలర్ పార్వతి దేవి, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, గంగన్న, రాజు, ఆశ వం-్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లిలో రూ.1.73 కోట్ల అక్రమాలు

### పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**వారధి న్యూస్, జడ్చర్ల :** పోలేపల్లి గ్రామ పంచాయతీలో 1.73 కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు డీఎల్పీఓ విచారణలో తేలిన నేపథ్యంలో, గతంలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన శివ్ ప్రకాష్ను అధికారులు శుక్రవారం సస్పెండ్ చేశారు. ప్రస్తుతం శివ్ ప్రకాష్ హన్వాడ మండలంలో అమ్మపూర్ తాండాలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అక్రమాలకు సంబంధించిన సమాచారం వెలుగులోకి రావడంతో, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీను



**వారధి న్యూస్, షాద్ నగర్:** ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీను భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పసిగట్టి ఆందోళన పోరాటాల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ అడ్డాల వద్ద ఎదుర్కొంటున్న మంచినీరు, టాయిలెట్ వసతులు లేని సమస్యలను సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్నారని, దీనికి ప్రభుత్వం, స్థానిక నాయకులు తక్షణమే స్పందించాలని కోరారు. అలాగే, కార్మికుల భోజన అవసరాల కోసం ఐదు రూపాయలకే భోజన వసతి ఏర్పాటు చేయాలని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు గడ్డం జంగయ్య సిపిఐ ఫరూక్ నగర్ మండల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ - 167 కె పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కల్వకుర్తి - నంద్యాల జాతీయ రహదారి ఎన్ హెచ్ - 167కె నిర్మాణంలో భాగంగా కొల్లాపూర్ నుంచి చౌటబెట్ల గ్రామానికి వెళ్ళే దారిలో ఫ్లైఓవర్ ఎత్తు తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని, అందువల్ల ఫ్లై ఓవర్ ఎత్తు పెంచాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును చౌటబెట్ల గ్రామ ప్రజలు కోరారు. శుక్రవారం కొల్లాపూర్ సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు చౌటబెట్ల గ్రామ నాయకులు, ప్రజల తో కలిసి పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణం ఎత్తు పెంచాలని తక్కువగా ఉంటే జరిగే ఇబ్బందులను మంత్రి జూపల్లి జాతీయ రహదారి నిర్మాణ సంబంధిత అధికారులతో మాట్లాడారు. అధికారులు సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# ఉన్మాదుల ట్రైనింగ్ కేంద్రంగా మారింది

### ఎంపీ ఈటల రాజేందర్



**వారధి న్యూస్, సికింద్రాబాద్:** కుమ్మరగూడ ముత్యాలమ్మ గుడి వద్ద ప్రెస్ మీట్ నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్, "హైదరాబాద్ ఉన్మాదుల ట్రైనింగ్ కేంద్రంగా మారిందని ఈ ఉదంతం చెప్తుందని, ఎంక్వయిరీ చేసి వీటిని నిలువరించాలని డిమాండ్ చేస్తున్నాము" అని వ్యాఖ్యానించారు. "మీకు చేతకాకపోతే కేంద్రం సాయం కోరండి. స్థానిక ఎంపీగా ఇక్కడ జరిగిన సంఘటనలన్నీ కేంద్ర హోం మంత్రికి నివేదిక అందిస్తాను" అని ఆయన స్పష్టం చేశారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్ల కోసం చిల్లర రాజకీయాలు చేస్తే, ఇక్కడ జరిగే పరిణామాలకు భాధ్యత వహించాలి. గత 15 రోజులుగా హోటల్‌లో హిందూమతంపై ద్వేషాన్ని పెంచే మీటింగ్‌లు జరుగుతున్నాయి. అందులో ప్రభావితం అయిన ఒక ముస్లిం వ్యక్తి అమ్మవారి విగ్రహాన్ని కాళ్ళతో తన్ని ధ్వంసం చేశాడు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిని పోలీసులు పట్టుకున్నప్పుడు, అతనికి సెల్ ఫోన్‌లు అందించి విద్వేషం రెచ్చగొట్టే పోస్టులు పెడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. "ఈ ఉన్మాదనికి ఇప్పటికే మన రాష్ట్రంలో అనేక మంది అమాయకులు బలయ్యారు. ఈ ఉన్మాదం ప్రపంచానికి సవాలుగా మారింది. కానీ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది" అని ఆయన జోస్యం చేసారు. "మెట్రోపోలీస్ హోటల్‌లో 200 మందికి పైగా విద్వేష పూరిత సమావేశం పెట్టుకుంటే, ఇంటిలిజెన్స్ పోలీసులు ఏమి చేస్తున్నారు? ఇక్కడ ఎంతమందిని చంపాలని ప్లాన్ చేసారో ప్రజలకు చెప్పాలి" అని ఎద్దేవా చేశారు. "ప్రజలారా, భయపడవద్దు. మేము మీకు అండగా ఉంటాము. ఇక్కడి ప్రజలు నేడు సికింద్రాబాద్ బంద్‌కి పిలుపునిచ్చారు. వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను" అని ఈటల రాజేందర్ అన్నారు.



## కళా నీరాజనం

### రతన్ టాటాకు నివాళి

**వారిది న్యూస్, వనపర్తి :** ఉపాధ్యాయుడు పోరెడ్డి సాయిచందర్ రెడ్డి చేసిన ప్రత్యేక కళా కార్యం, పారిశ్రామిక రత్నం రతన్ టాటా కు అర్పించబడింది. పుచ్చ కాయపై చెక్కి చేసిన చిత్రంతో, ఆయన సమాజానికి ఉన్న విలు వలను మరియు దాని కోసం సాయించిన గొప్ప వ్యక్తిత్వాన్ని అభినందించారు. సాయిచందర్ రెడ్డి మాట్లాడుతూ, "దేశానికి ఏ విపత్తు వచ్చినా, ఈ స్థాయిలో త్యాగం చేసే వ్యక్తులు నేటి సమాజంలో కొరవడుతున్నారని" ఆవేదన వ్యక్తం చేశారు. "సంపద యొక్క సార్థకత, అది సమాజానికి ఉపయోగపడే విధానంలోనే ఉంటుంది" అని ఆయన కచ్చితంగా పేర్కొన్నారు. గతంలో సాయిచందర్ రూపొందించిన కళాకృతులు, మాతృమూర్తి ప్రేమ, కరోనా జాగ్రత్తలు వంటి అంశాలను వినూత్నంగా సమాజానికి పరిచయం చేశాయి. ఈసారి ఆయన రూపొందించిన రతన్ టాటా శిల్పం, ఆయన గొప్పదనాన్ని గుర్తు చేస్తూ, కళాభిమానులకు ప్రత్యేక అనుభవాన్ని అందించింది.




## మత్స్య కారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**వారధి న్యూస్, దేవరకద్ర :** మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని. శుక్రవారం, కానాయపల్లి శంకర సముద్రంలో మత్స్యకారుల కులస్తులతో కలిసి 6 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేప పిల్లల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం పండుగలా జరుపుతున్నదని, మత్స్యకారుల కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్ళేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తుందని,



ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మధుసూదన్ రెడ్డి అన్నారు. తదనంతరం, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శివ గార్డెన్స్‌లో కేశపాగు రమేష్ అబ్రహం వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## కరాటే స్కూల్ గేమ్స్‌లో ఉమ్మడి జిల్లాకు ఎంపిక

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ కరాటే స్కూల్ గేమ్స్‌లో వనపర్తి జిల్లా కరాటే సెలక్షన్స్ నిర్వహించబడ్డాయి. అండర్ 14 బాలుర విభాగంలో జింకల కుమార్, శివకుమార్, ధర్మీత్, మరియు అరవింద్ ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు. బాలికల అండర్ 14 విభాగంలో జోషిక, ప్రణతి, జాహ్నవి, మరియు మేఘన సెలెక్ట్ అయ్యారు. అదేవిధంగా, అండర్ 17 విభాగంలో బాలురలో ఎండి ఫిరోజ్, దర్శిత్, మరియు ఎండి అన్వర్ ఎంపిక అయ్యారు. బాలికల విభాగంలో చంద్రకళ, కీర్తన, మరియు స్మృతి సెలక్షన్స్‌లో ఉన్నారు. జిల్లా కరాటే ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, శేఖర్, రాము, నరేందర్, శివ, నబి, గోపాల్, సురేందర్ కరాటే మాస్టర్లు ఈ విషయాలను తెలిపారు. ఇలా ఎంపికైన క్రీడాకారులు శనివారం మహబూబ్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే ఉమ్మడి జిల్లా సెలక్షన్స్‌లో పాల్గొనాలని వారు సూచించారు.



## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు చేర్చిన పోలీసులు

**వారిది న్యూస్, పెబ్బేర్:** పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పారు. ఎర్రవల్లి చౌరస్తాలో బస్సు ఎక్కి పెబ్బేర్ బస్టాండ్ లో అబ్బాయి బస్సు దిగి పోవడంతో అబ్బాయి తప్పిపోవడం జరిగింది. అయితే తప్పిపోయిన బాలుని పెబ్బేరు పోలీసులు గమనించి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అబ్బాయి తల్లిదండ్రులకు ఫోన్ చేసి పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో బాలుడు నీ తల్లిదండ్రులకు అప్పజెప్పున్నట్లు ఎస్ ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



## మహిళల భద్రతకు 'భరోసా'

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లాలో, మహిళలు మరియు అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న "భరోసా" కేంద్రం గురించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేంద్రం బాధితుల ఆర్థికాభివృద్ధికి కూడా సహాయాన్ని అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. "ఫోక్సో మరియు అత్యాచార కేసుల్లో ఉన్న చాలా మంది బాధితులకు భరోసా కేంద్రం అండగా నిలుస్తుంది" అని చెప్పారు. భరోసా సిబ్బంది బాధితుల నివాస ప్రాంతాలను సందర్శించి, వారి సాంఘిక మరియు ఆర్థిక స్థితిని దృష్టిలో పెట్టుకుని, "భరోసా బాధిత సహాయ నిధి కింద 5,000 నుంచి 10,000 రూపాయల వరకు తక్షణ పరిహారం అందించడం జరుగుతుంది" అని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి ఆర్థిక సహాయం కింద "పీజీ కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5,000 రూపాయలు" అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. "ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతంగా తమ కాళ్లపై నిలబడగలిగి, సాధికారతలో భాగం కావాలని' ఎస్పీ సలహా ఇచ్చారు.


## జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ..

**వారధి న్యూస్, మేడ్చల్:** చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యార్థులను భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్త ఐఏఎస్ కోరారు. శుక్రవారం శుక్రవారం జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాలు - 2024 పోస్టర్ ను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త ఐఏఎస్ తన ఛాంబర్ లో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో శాస్త్ర ప్రచారం, శాస్త్ర ధృకథం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి ఎంతో కృషి చేస్తున్న ఏకైక సంస్థ జనవిజ్ఞాన వేదిక అన్ని అన్నారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారి మాట్లాడుతూ.. బాల్యదశ నుంచే విద్యార్థుల్లో మూఢ నమ్మకాలను తొలగించి, సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్టులు, విద్యార్థి దశలో ఎంతో ఉపయోగకరమని అన్నారు. జన విజ్ఞాన వేదిక పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ..



పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండలస్థాయిలో నవంబర్ 21న, జిల్లాస్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 14,15,16 తేదీల్లో అదిలాబాదులో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిలో అన్ని పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## జిల్లాలో 33 కేంద్రాల్లో గ్రూప్ 3 పరీక్షలు

- ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 3 పరీక్షలు జరగాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు బాదావత్ సంతోష్, అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తన కార్యాలయం నుండి, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్ 3 పరీక్షలు పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు బాదావత్ సంతోష్, మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా నుండి 9792 మంది అభ్యర్థులు గ్రూప్ 3, పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నవంబర్ 17, 18 తేదీలలో జరిగే గ్రూప్ 3 పరీక్షలకు జిల్లాల్లో 33 పరీక్షా కేంద్రాలను గుర్తించామని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు.

## అధునాతన శిక్షణ కేంద్రాల ద్వారా
# యువతకు శిక్షణ

- కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదు నుండి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని మన్ననూరు ఐటిఐ నందు అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ అధికారులుగా జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్ను నియమించామని, డి ఆర్ డి ఏ మరియు ఐటిడిఏ అధికారులను ఇందులో భాగస్వామ్యం చేశామని, విద్యార్థులు ఐటిఐ లో అడ్మిషన్ పొందడానికి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఒకటి రెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానని అన్నారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక అవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం మరియు టాటా కన్సల్టెన్సీ సంయుక్తంగా అదునాతన సాకేంతికకు కావలసిన ఆరు (06) ఈ క్రింది కోర్సుల లో నేరుగా ప్రభత్వ ఐ.టి.ఐ కళాశాల ,మన్ననూర్ నందు ప్రవేశాలు జరుగుతున్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన 241 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు , 100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కోసం ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించి లబ్ధిదారులకు వీలైనంత త్వరలోనే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాధవి, ఆయా మండలాల తహాశీల్దార్లు, నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు
# ముఖ్యమంత్రి కప్

- సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణానికి శుక్రవారం చేరుకోగా, సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి జిల్లా కలెక్టర్ ఘనంగా స్వాగతం పలికినారు. అనంతరం ఈ ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ దాకా కొనసాగిన సీఎం కప్ ర్యాలీ లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సుమారు 600 మంది విద్యార్థిని, విద్యార్థులు క్రీడాకారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలన్న సంకల్పంతో గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ యువతలో క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలని అన్నారు..సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సీతారాం, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, పలు రకాల క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7న నిరసన దీక్షకు సిద్ధం

### మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి




**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రి, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లోని రిజర్వాయర్ల నుండి కాలువల ద్వారా నీటిని విడుదల చేసేందుకు క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లాలని డిసెంబర్ 7 లోపు పనులు పూర్తి చేయకపోతే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లోని ప్యాకేజీ 3 వద్ద డిసెంబర్ 7న నిరసన దీక్ష చేపడతానని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్లు ఎప్పుడు నింపుతారని నార్లాపూర్ ఏదుల వట్టెం కర్వేన రిజర్వాయర్లను పూర్తిచేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక ఉందా అని ప్రశ్నించారు. 2004లో ప్రాజెక్టు పనులు ప్రారంభించే సందర్భంలో రిజర్వాయర్లలో నాలుగు మోటర్లు 800 క్యూసెక్కుల నీటిని 24 వేల మెగావాట్ల విద్యుత్తు తో ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందని ఆ తరువాత ఐదు మోటర్లు 30 వేల మెగావాట్ల విద్యుత్తు కోసం ప్రణాళికను సిద్ధం చేసి కాలువల సైజును తగ్గించారని ఆయన మండిపడ్డారు. రిజర్వాయర్లలో మోటర్లు బిగించడం జరిగిందని వాటి ద్వారా కాలువలకు నీటిని సరఫరా చేసే అవకాశం ఉన్న ఎందుకు సరఫరా చేయడం లేదని ఎమ్మెల్యేలను మంత్రిని నిలదీశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారని హడావుడిగా ఎనిమిది కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని నామమాత్రంగా సమీక్ష చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. జిల్లా వాసి ముఖ్యమంత్రిగా ఉండడం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలకు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే వీరంతా కలిసి ప్రాజెక్టుల వద్ద తిష్ట వేసి పనులు పూర్తి చేయాలని కోరారు. పంట కాలువలు ఏర్పాటు చేయకుండా నీటి సరఫరా పూర్తిగా సాధ్యం కాదని వీటిపై దృష్టి సారించి ఒక క్యాలెండర్ ప్రకారం పని చేయాలని డిమాండ్ చేశారు. తన హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నేడు రైతులకు వరంగా మారిందని రిజర్వాయర్లో మోటర్లు నీట మునిగిన అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన పత్తి కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి చారించాలని గతంలో 7500 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేడు 5000 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ప్రజలు మరియు రైతుల సమస్యలపై ఎందుకు దృష్టి సారించడం లేదని రైతుబంధు ఎందుకు జమ చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందాతనాన్ని మరిచి విమర్శలకే పరిమితమవుతున్నారని ఒకవైపు పాలసీ నిర్ణయాలు మంత్రులు ప్రకటించడం దారుణమని పాలసీ నిర్ణయాలను క్యాబినెట్ లేదా ప్రభుత్వం వేసిన కమిటీ ప్రకటించాలని ఆయన గుర్తు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంతం 69 శాతం ఉన్న తెలంగాణకు దక్కవలసిన నీటి వాటాను సద్వినియోగం చేసుకోవడంలో వాటికి కావాల్సిన రిజర్వాయర్లను నిర్మించడంలో పాలకులు ఎందుకు దృష్టి సారించడం లేదని నిలదీశారు. పంట నష్టపరిహారం పై నివేదికలు సకాలంలో అందిస్తే రైతులకు లబ్ధి చేకూరుతుందని నిర్లక్ష్యం వల్లే రైతులకు లబ్ధి చేకూరడం లేదని అన్నారు ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి నాగం శశిధర్ రెడ్డి బాలగౌడ్ తిమ్మాజీపేట పాండు లక్ష్మయ్య అహ్మద్ పాషా సత్యం భీముడు విష్ణు వెంకటస్వామి శంకర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు



**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** జిల్లా కేంద్రం అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి, శివ పంచాయతన,లలితా మాత ఆలయంలో ఇటీవల దసరా శరన్నవరాత్రులలో పంచలోహా శ్రీ చక్రం ను ప్రముఖ పౌరాణిక, జ్యోతిష్య,వేద పండితులు శ్రీమాన్ నంబి వేణు గోపాల ఆచార్య కౌశిక చే స్థాపించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం మాతలచే సామూహిక కుంకుమ పూజలు చేయడానికి నిశ్చయించినట్టు ఆలయ ఉపాధ్యక్షుడు కొత్త మోహన్ తెలిపారు. ఉటూరి రమ,కొత్తపెల్లి తనూజ,వీరబత్తిని పద్మజ లు మాట్లాడుతూ శ్రీ చక్రము సన్నిధి లో కుంకుమ పూజలు చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.



### దోమల పుట్టుక నివారణకు
## ప్రతి శుక్రవారం పొడి దినం పాటించాలి

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ఇంటి ఆవరణలో దోమలు పుట్టకుండా నివారణ చర్యలో భాగంగా ప్రతి కుటుంబం నీటి వాడుక వస్తువులను ప్రతి శుక్రవారం పొడిగా ఉంచితే లార్వా నివారణతో పాటు దోమల పుట్టుక,దోమల పెరుగుదలను అరికట్టవచ్చునని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.ఆలోచన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తున్నామని తెలిపారు.శుక్రవారం నాడు లట్టుపల్లి,మంగనూరు,గంగారం ఎర్రకుంట తండాలలో ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలతో ఇంటింటా దోమల లార్వ నివారణకు ఆబైట్ ఆయిల్ వితరణతో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమకాటుతో సోకే మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ బోదకాలు మెదడువాఖి వ్యాధులను నివారించుటకు దోమల పుట్టకుండా పుట్టకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ తేజస్విని,పర్యవేక్షకులు శశికళ,బాలమని ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి అబ్దుల్ సలీం నగేష్,బొజ్జమ్మ, జ్యోతి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎక్స్ గ్రేషియా కోసం దరఖాస్తు

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా తమకు చెల్లించాలని గల్ఫ్ మృతుడు తౌటు రామచంద్రం కుమార్తెలు ప్రవళిక,అక్షితలు శుక్రవారం హైదరాబాద్ బేగంపేట ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో దరఖాస్తు చేశారు.జగిత్యాల పట్టణం క్రిష్ణానగర్ కు చెందిన రామచంద్రం జనవరిలో దుబాయిలో మృతి చెందారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం.సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు చొరవ తీసుకొని తమకు రూ.5 లక్షల మృత ధన సహాయం ఇప్పించాలనిహౌప్రవళిక, అక్షితలు విజ్ఞప్తి చేశారు.మాజీ ఐఎఫ్ఎస్ అధికారి, అంబాసిడర్ డా. బిఎం.వినోద్ కుమార్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి లు దరఖాస్తు రాయడంలో వారికి సహకరించారు.



# 20న వారణాసిలో ప్రధాని పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**వారణాసి, అక్టోబర్ 18:** ప్రధాన మంత్రి మోదీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్టలను చేపట్టనున్నారు. రూ.380.13 కోట్లతో 15 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, రూ.2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి పర్యటనలో భాగంగా సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచే దేశంలోని 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. బాగ్‌డోగ్రా (బెంగాల్), దర్భంగా (బీహార్), ఆగ్రా (యూపీ) విమానాశ్రయాల్లో కొత్త సివిల్ ఎన్‌క్లేవ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. వాటి అంచనా వ్యయం రూ.3,041 కోట్లు. ఇది కాకుండా, రేవా ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, మా మహామాయ ఎయిర్‌పోర్ట్ అంబికాపూర్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, సర్సావా ఎయిర్‌పోర్ట్‌లో సివిల్ ఎన్‌క్లేవ్ నిర్మాణ ప్రాజెక్టులను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. వీటి కోసం రూ.255.18 కోట్లు ఖర్చు చేయనున్నారు.



# స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

## వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ
## హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసి అందచేత

**హైదరాబాద్, అక్టోబర్18 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు. లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ ప్రక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.' అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం

- వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిన జగన్
- ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకోవాలి
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 18 :** గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. వ్యవస్థలన్నింటిని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఈ సమావేశం పట్ల రాష్ట్రం మొత్తం ఎందుకు ఆసక్తి కనబరుస్తుందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. చేసిన పనులను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని పార్టీ భవిష్యత్తు దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ నమ్మకంతో ప్రజలు మనకు ఓటేశారో ఆ నమ్మకాన్ని అంతా నిలబెట్టుకోవాలని సూచించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. ఐదేళ్లు తీవ్రంగా నష్టపోయి, కష్టనష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల బాధను సమన్వయం చేసుకోవాలన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. ఈ విధంగా అధికారులు సహా వ్యవస్థలన్నీ నాశనమైన పరిణామాలు గతంలో చూడలేదన్నారు. వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించటం, పరిమిత వనరుల కారణంగా అన్నీ సరిచేయటానికి సమయం పడుతోందని తెలిపారు.తనను జైల్లో పెడితే పవన్‌కల్యాణ్ వచ్చి పరామర్శించి.. తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్‌రేట్ ఇచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. 'ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం అని వివరించారు. గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయాం. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు.. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే. కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కనుక నిలదొక్కుకుంటున్నాం. 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్టను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం. వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం.. అందరినీ ఆదుకున్నాం. చండీగఢ్‌లో హరియాణా సీఎం ప్రమాణస్వీకారం తర్వాత ఎన్డీయే సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ 5 గంటల పాటు అక్కడ కూర్చున్నారు. మోదీ అంతసేపు ఉండాల్సిన అవసరం లేదు. కానీ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. మోదీ నుంచి నేర్చుకోవాలి. ఆయన పట్టుదల, కృషి వల్లే మూడోసారి ప్రధాని అయ్యారు. ఆరుసార్లు గుజరాత్‌లో భాజపా గెలిచింది. మూడోసారి హరియాణాలో విజయం సాధించారు. సమష్టిగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఏం చేసినా ప్రజలను దృష్టిలో ఉంచుకుని చేశారు. దేశంలో ఎవరికీ దక్కని విజయం మోదీకి దక్కిందంటే దాని వెనుక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉన్నాయి. ఎక్కడా తప్పు చేయకుండా పార్టీని ఆయన కాపాడుకుంటూ వస్తున్నారు'అని చంద్రబాబు కొనియాడారు. ఏ శాఖలోనూ సరైన ఆడిట్ జరగలేదన్నారు. కేంద్ర నిధులను కూడా ఇష్టానుసారం మళ్లించేశారని మండిపడ్డారు. మనం ఇప్పుడు ప్రవర్తించే విధానం వల్లే వచ్చే ఎన్నికల ఫలితాలు, మెజారిటీ ఆధారపడి ఉంటాయన్నారు. ఎన్ని అరాచకాలు చేయకపోతే 151 సీట్లు వచ్చిన వైసీపీ 11కి పడిపోయిందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలని అన్నారు. 'మనమూ అదే తీరున వెళ్తే రాష్ట్రం మళ్లీ రావణ కాష్టమే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టకూడదు, అలాగని కక్షసాధింపులకు వెళ్లకూడదు... ఈ వ్యత్యాసాన్ని గమనించాలి. సంఘటిత శక్తిగా పనిచేస్తేనే ప్రజల అంచనాలను అందుకోగలం. ఎన్డీఏలో ఎవ్వరు తప్పు చేసినా ఆ ప్రభావం ముఖ్యమంత్రి మీదే ఉంటుందని ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. నాయకుడికి విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పట్టినా... చెడకొట్టుకోవాలనుకుంటే నిమిషం చాలు. నాతో సహా ఎవరికైనా ఇదే ఫార్ములా వర్తిస్తుంది. తదుపరి ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతం ఇచ్చేందుకే నిన్న ప్రధాని ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశంలో ఐదు గంటలు కూర్చున్నారు. ఇక్కడ మనమూ అదే సిద్ధాంతాన్ని అనుసరించాలి' అని స్పష్టం చేశారు.గత ఐదేళ్లు సాగిన అరాచకం కారణంగా నాతో సహా, ప్రజలు, నేతలు అంతా ఇబ్బంది పడ్డారు. గెలిచాం కాబట్టి ఇక మన పని అపోయిందనుకుంటే చాలా ఇబ్బందులు ఉంటాయని గుర్తించాలి. యువత, విద్యావవంతులు ఇలా దాదాపు 65 మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారు. మంత్రుల్లో 18 మంది కొత్తవారే ఉన్నారు. ప్రతీ ఇంట్లోనూ చిన్నపాటి సమస్యలుండి సమన్వయం చేసుకున్నట్లే... కుటుంబం లాంటి పార్టీలోనూ ఉండటం సహజం' అని చంద్రబాబు వెల్లడించారు. ఇసుక, మద్యం విధానాల్లో వైసీపీ చేసిన తప్పే పార్టీ నాయకులూ చేస్తానంటే ఊరుకోనని హెచ్చరించారు. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి వస్తే పార్టీకి, నేతలకూ ఇబ్బందే అని అన్నారు. ఇసుక, మద్యం అంశాల్లో ప్రతీ ఒక్కరికీ క్రమశిక్షణ అవసరమని స్పష్టం చేశారు. మాగుంట కుటంబం ఎప్పటి నుంచో మద్యం వ్యాపారంలో ఉందని... అలాంటి వాళ్లు తప్ప మిగిలిన వాళ్లు కొత్తగా మద్యంలో వేలు పెడతామంటే కుదరదన్నారు. మద్యంలో వైసీపీ నేతలు దోచిన డబ్బు బస్తాలు బస్తాలుగా వారి దగ్గర ఉందన్నారు. 'మన దగ్గర మంచి లేకపోతే... డబ్బు ద్వారా ఏ ఎన్నికా గెలవలేం. మద్యం, ఇసుక విధానాలపై మళ్లీ విడిగా అందరితో మాట్లాడతా. ప్రతీ నియోజకవర్గంలో ఒకటీ అంతకంటే ఎక్కువ పారిశ్రామిక పార్కులు పెడతాం. రైతుల భాగస్వామ్యంతోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. రైతుల భూముల్ని అభివృద్ధి చేసేందుకు డెవలపర్స్ ముందుకొస్తే,రైతులకు పరిశ్రమల్లో భాగస్వాముల్ని చేసి వారి జీవితాల్లో మార్పులు తీసుకొస్తాం. వైసీపీ తవ్విపోయిన గుంతలను దాదాపు రూ.700 కోట్లు ఖర్చు పెట్టి మనం పూడ్చుతున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో టన్నుల కొద్దీ వైసీపీ చెత్తపేర్చినా మన నేతలెవ్వరూ చూడట్లేదు, మాట్లాడట్లేదు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా... పరిష్కరించే బాధ్యత నాయకులదే. ఎన్నికల్లో సూపర్ 6 పథకాలు మాదిరి ప్రభుత్వం సూపర్ 6 పాలసీలు తీసుకొచ్చింది. ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ 6 పాలసీలు గేమ్ ఛేంజర్ కానున్నాయి' అని పేర్కొన్నారు.'2029లో మళ్లీ గెలవాలంటే ఎన్డీఏ ను అనుసంధానం చేసుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ఎమ్మెల్యేలను భాగస్వాముల్ని చేస్తా. రాష్ట్ర ప్రభుత్వం చేసే పనులతో పాటు కేంద్రం చేసే పనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మూడు పార్టీలు సమన్వయం చేసుకోవటం, అవసరమైన సందర్భాల్లో అధ్యక్షులు మాట్లాడుకోవటం చేస్తాం. తెలుగుదేశం ఎమ్మెల్యేలు లేని 41 నియోజకవర్గాల్లో టీడీపీని కాపాడుకోవటంతో పాటు మిత్రపక్ష ఎమ్మెల్యేలకు అండగా నిలవాలి. ఎవరిదారి వారు చూసుకుంటే మళ్లీ ఎన్నికలొచ్చినప్పుడు ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టీ ప్రతీ నియోజకవర్గంలో మూడు పార్టీల సమన్వయం అవసరం. ప్రతీ సమస్యా నా దగ్గరకే రావాలి, నేనే పరిష్కరించాలంటే కుదరుదు. మంత్రులూ దీనికి బాధ్యత తీసుకోవాలి. ప్రజా వినతులను పరిష్కరించటానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి బాధితుల్లో నమ్మకం పెంచాలి. వచ్చే ప్రతీ వినతి సాధ్యం కాకపోతే ఎందుకు సాధ్యం కాదో వివరణ ఇవ్వాలి, సాధ్యమయ్యే ప్రతీ వినతి పరిష్కరించాలి' అని సీఎం స్పష్టం చేశారు.



# జానీ మాస్టార్ మంచి వాడు

## అతను ఎలాంటి తప్పు చేయడు అనీ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** జానీ మాస్టార్ మంచివాడని మరో లేడీ కొరియో గ్రాఫర్ అనీ మాస్టర్ కితాబునిచ్చారు. అతను నిర్దోషి అని తేలితే పరిస్థితి ఏంటని కూడా ప్రశ్నించారు. తనకు తెలిసి జానీ ఎలాంటి తప్పు చేసే మనిషి కాదన్నారు. మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కుంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణలపై కొరియోగ్రాఫర్ అని మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో అని మాస్టర్ మాట్లాడుతూ... జానీపై కేసు పెట్టడంతో తాను షాక్‌కు గురైనట్లు తెలిపారు. నేషనల్ అవార్డ్ క్యాన్సిల్ అవటం బాధించిందన్నారు. అది తెలుగు టెక్నిషియన్ కి ఇచ్చిన పురస్కారమన్నారు. జానీ తప్పు చేసినట్లు ప్రూవ్ కాలేదని.. తాను జానీ దగ్గర రెండు సంవత్సరాలు వర్క్ చేసినట్లు చెప్పారు. జానీ మంచివారు.. ఎందుకో వారిపై ఆరోపణలు రావటం బాధాకారం..తప్పు జరిగితే శిక్ష పడాలి.. కానీ జానీ నిరపరాధి అని తెలితే ఏంటి..!! లేడి కొరియోగ్రాఫర్‌గా చెబుతున్నా.. ఈ ఫీల్డ్‌లో ఎంతో కష్టపడాలి. కెరీర్‌లో ఎప్పుడు నాకు కాస్టింగ్ కౌచ్ అనేది ఎదురు కాలేదు. విక్టిమ్ కొన్ని రోజుల వరకు జానీని దేవుడు అని చెప్పింది.. విక్టిమ్ జానీ మాస్టర్ వద్ద వర్క్ చేసేటప్పుడు హ్యాపీగా ఉండేది. కానీ సడెన్‌గా ఆరోపణలు చేయటాన్ని ఎలా చూడాలని అన్నారు. 'జానీ నాకు గురువు.. ఆయన ఇలా జైలులో ఉండటం ఏ మాత్రం కరెక్ట్ కాదని





పిస్తోంది.. అమ్మాయి విషయం కాబట్టి సెన్సిటివ్ విషయం కాబట్టి.. ఎవరు మాట్లాడలేకపోతున్నారు? జానీపై ఇండస్ట్రీలోనే కుట్ర పన్నారనే విషయంపై నేను మాట్లాడలేను.. ఏ యూనియన్‌లోనైనా ఇష్యూస్ ఉంటాయి. డాన్సర్ కు హెల్త్ ఇష్యూ వస్తే ఫస్ట్ హెల్ప్ చేసేది జానీ, శేఖర్, భాను మాస్టర్స్. డాన్స్ మాస్టర్స్ యూనియన్ స్టాం÷-రగ్‌గా ఉంటుంది. గతంలో విక్టిమ్‌కు డాన్స్ యూనియన్ కార్డ్ కోసం జానీ మాస్టర్ వైఫ్ గట్టిగా అడిగారు.. విక్టిమ్‌కు కార్డ్ ఇవ్వాలంటే రూల్స్ రెగ్యులేషన్స్ ఫాలో కావాలి.. కానీ జానీ అధ్యక్షుడిగా ఆమె కార్డ్ ఇవ్వకుండా తొక్కి పెట్టారనటం తప్పు. విక్టిమ్ గతంలో నాతో తనకు హీరోయిన్ అవ్వాలని ఉందని చెప్పింది.. ముందు నువ్వు మంచి డాన్సర్ అవ్వమని చెప్పాను. జానీ కేసు జడ్జిమెంట్ కోసం అందరం వెయిటింగ్‌లో ఉన్నాము' అని కొరియోగ్రాఫర్ అని మాస్టర్ చెప్పుకొచ్చారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# తిరుమల భక్తులకు శుభవార్త

- జనవరి ఆర్జిత సేవాటిక్కెట్లు
- నేడు విడుదల చేయనున్న టిటిడి


**తిరుమల, అక్టోబర్ 18 :** ప్రపంచవ్యాప్తంగా తిరుమల శ్రీవారికి కోట్లాది మంది భక్తులున్నారు. వారంతా ఏడాదిలో ఏదో ఒక రోజులో.. ఆయన్ని దర్శించుకునేందుకు తిరుమలకు తరలి వస్తారు. ఆ క్రమంలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) వివిధ చర్యలు చేపట్టింది. వారిని దృష్టిలో ఉంచుకుని శ్రీవారి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు ఉన్న పలు సేవా టికెట్లను టీటీడీ విక్రయిస్తుంది. ఆ క్రమంలో 2025 జనవరికి సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను అక్టోబర్‌లో టీటీడీ అందుబాటులోకి తీసుకురానుంది. అందులోభాగంగా తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించి జనవరి కోటాను శనివారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విడుదల చేయనుంది. సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబరు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకో వచ్చని టీటీడీ ప్రకటించింది. అయితే ఈ టికెట్లు పొందిన భక్తులు అక్టోబర్ 21వ తేదీ నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఇక వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని వివరించింది. కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లను అక్టోబర్ 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తామని వివరించింది. వర్షాకాలం కావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఇక తిరుమలలో సైతం భారీగా వర్షం పడుతుంది. దీంతో తిరుపతి చుట్టుపక్కన ఆవరించిన ఏడుకొండలు సైతం పచ్చదనాన్ని పరుచుకుంది. ఓ వైపు వరుస సెలవులు రావడంతో తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా క్యూ కడుతున్నారు.



# మహిళలకు ఉచిత బస్సు హామీ ఏమయ్యింది?

### పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన షర్మిల

**విజయవాడ, అక్టోబర్ 18 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన పల్లె వెలుగు బస్సులో ప్రయాణించారు. బస్సులో ఆమె విజయవాడ బస్ స్టాండ్ నుంచి తెనాలి వరకు ప్రయాణం చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాదిరిగానే ఏపీలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. బస్సులో సాటి ప్రయాణికులతో ఆమె ముచ్చటించారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం అవసరమా.. లేదా..? అని మహిళలను ప్రశ్నించారు. పలువురు మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ ఉచిత బస్ సౌకర్యం కావాలనే చెప్పారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ నేతలు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ హామీని ఎందుకు నెరవేర్చడం లేదని షర్మిల ప్రశ్నించారు. ఇచ్చిన హామీని మర్చిపోయారా..? అని నిలదీశారు. కాగా, ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులు కొందరు షర్మిలతో సెల్ఫీలు తీసుకున్నారు.



# శ్రీశైలానికి భారీగా వరదనీరు

### ఒక్కగేటు ఎత్తి నీటి విడుదల

**నంద్యాల, అక్టోబర్ 18 :** ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలానికి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ఒక క్రస్టు గేటు 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నిండా నీళ్లు, గేట్లు ఎత్తడంతో దిగువకు వస్తున్న నీళ్లతో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు కనుల విందు చేస్తుంది. శ్రీశైలం ప్రాజక్టు పరిసర ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్న వరద నీటితో ఇన్ ఫ్లో పెరిగింది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 93వేల 270 క్యూసెక్కులుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయినీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.50 అడుగులకు చేరింది. ప్రాజక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 212.9198 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లోరెండింటిలోనూ విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. గేట్ల ద్వారా ఔట్ ఫ్లో 95వేల 626 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు అధికారులు.

# పార్టీకి, నాకూ.. చెడ్డపేరు తీసుకు రావద్దు

- ప్రజలతో మమేకం కండి.. వారి సమస్యలు వినండి
- కేడర్‌ను విస్మరించినా సహించేది లేదు
- ఉచిత ఇసుకలో వేలు పెడితే ఊరుకునేది లేదు
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఘాటు హెచ్చరిక



**అమరావతి, అక్టోబర్ 18 :** ఏ ఒక్క ఎమ్మెల్యే వల్ల పార్టీకి, తనకు చెడ్డపేరు వస్తే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయం లో నేతలకు స్పష్టత ఉండాలని మందలించారు. పార్టీ నేతలు ఎమ్మెల్యేలు, ఎంపీలను గౌరవించాలని అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... ఎంపీలు, ఎమ్మెల్యేలను కలుపుకుని పోవాలని అన్నారు. కొంత మంది ఎమ్మెల్యేలు కేడర్‌ను పట్టించు కోవడం లేదని అన్నారు. కేడర్‌నీ నిర్లక్ష్యం చేస్తున్నారని.. తన దగ్గర అన్ని వివరాలు ఉన్నాయని చెప్పారు. ఏ వ్యక్తి కూడా పార్టీ, కేడర్ లేకుండా గెలవలేరని ఎం చంద్రబాబు అన్నారు. 'పార్టీ ఇచ్చిన విజయం మీది. పార్టీ వద్దు అనుకునే వారు ఇండిపెండెంట్‌గా గెలవాలి. పార్టీని రీస్ట్రక్చర్ చేసిన ప్రతిసారీ కార్యకర్తలు అర్థం చేసుకుని మద్దతుగా నిలిచారు. కార్యకర్తలు అధిష్ఠానం నిర్ణయాలకు మద్దతు పలికారు. పార్టీ ద్వారా గెలిచిన వారు పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి. పొలిటికల్ గవర్నరెన్స్ అంటే ప్రజలకు చేసే మంచిలో మనం భాగస్వాములుగా ఉండటం. పార్టీని క్యారీ చేయాలి. ఇది జరగకపోవడంతోనే గతం లో నష్టం జరిగింది. తప్పు చేసిన వారిని చట్టబద్ధంగా శిక్షిద్దాం. ఇష్టం వచ్చినట్లు అరెస్టులు జరగాలి అంటే కుదరదు. అది నా విధానం కాదు. చెడ్డపేరు తెచ్చుకునేందుకు మాత్రం నేను సిద్ధంగా లేను. ఇసుక విషయంలో ఎవరు వేలు పెట్టవద్దు....ఇసుక విష యంలో తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని అధికా రులకు స్పష్టంగా చెప్పా. ఇసుక విధానం సక్రమంగా అమలు కాకపోతే అధికారులను కూడా బాధ్యులను చేస్తా. అధికారులు నిబంధనల అమల్లో కఠినంగా ఉండాలి' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2029లో మళ్లీ మీ అందరినీ గెలిపించుకోవాలని చూస్తున్నా.. మీ పనితీరు కూడా బాగుండాలి. మీ పనితీరుపై మళ్లీ త్వరలో ఐవీఆర్ఎస్ ద్వారా సమా చారం, ఫీడ్ బ్యాక్ తీసుకుంటా. ప్రజలనుంచి వస్తున్న వినతులను పరిష్కరించే విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ చూపాలి. ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారంపై పర్యవేక్షణకు మంత్రులతో సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిష్కరించే విధానం తీసుకువద్దాం. కేంద్ర ప్రభుత్వం ఏపీలో హైవేల నిర్మాణంపై లక్ష కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అలాగే రైల్వేలో రూ. 75 వేల కోట్ల పనులు ఏపీలో జరగనున్నాయి. ఈ పనులు వేగంగా పూర్తి అయ్యేలా మనం కూడా సహకరించాలి. వీటిపై ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓనర్ షిప్ తీసుకుని పనిచేయాలి. అప్పుడు ప్రజల్లో మంచి పేరు వస్తుంది. ఆ ప్రాజెక్టులు వేగంగా పూర్తి అయ్యేలా దృష్టిపెట్టాలి. పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకోవాలి. పట్టభద్రుల ఓట్లనమోదులో పార్టీ నేతలు పనిచేయాలి. ఓట్ల నమోదుకు ఇంకా 19 రోజుల సమయం మాత్రమే ఉంది. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు ఎమ్మెల్యేలకు, జిల్లా పార్టీ అధ్యక్షులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలి.

# ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోంది

- దాచుకో.. దోచుకో.. తినుకో అన్నదే రూల్
- ప్రశ్నించే గొంతుకలను బెదిరిస్తున్నారు
- ఇసుక, మద్యం మాఫియాలు తయరయ్యాయి
- ఉచిత ఇసుక పేరుతో డబుల్ రేట్లు వసూళ్లు
- చంద్రబాబు సర్కార్‌లో కప్పం కట్టనిదే ఏ పనీ జరగదు
- రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని జగన్ వ్యాఖ్యలు



**అమరావతి, అక్టోబర్ 18 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. నూతనంగా ఏపీలో మద్యం, ఇసుక విధానాలు తీసుకుని వచ్చారని, వాటిలో అంతా అవినీతేనని జగన్ ఆరోపించారు. దోచుకో, పంచుకో, తినుకో అనేదే సీఎం చంద్రబాబు పాలనని మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ మీడియా సమావేశం నిర్వహించి ఏపీలోని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పాలనపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు సర్కార్‌లో కప్పం కట్టనిదే ఏ పనీ జరగదని జగన్ అన్నారు. అబద్దాలకు రెక్కలు కట్టి ప్రజల ఆశలతో ఆయన చెలగాటం ఆడారని జగన్ అన్నారు. ఎన్నికల వేళ సూపర్ సిక్స్ అని ఊదరకొట్టారని, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా సూపర్ సిక్సూ లేదు, సూపర్ సెవెనూ లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విధానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే స్వరాలు వినపడకుండా చేయాలని సీఎం చూస్తున్నారని, ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. మద్యం, ఇసుక పాలసీల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ప్రశ్నించిన వారిని భయపెడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు అడ్డగోలు హామీలు ఇచ్చి, ఇప్పుడు రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందంటున్నారని వెల్లడించారు. మార్పుల పేరుతో స్కాంలకు తెరలేపారని మండిపడ్డారు. మద్యం టెండర్లలో కుంభకోణానికి తెరతీశారని విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క డిస్టిలరీ కూడా లైసెన్స్ ఇవ్వలేదని అన్నారు. వైసీపీ హయాంలో నాసిరకం మద్యం విక్రయించారని ప్రచారం చేసిన టీడీపీ నాయకులు అదే డిస్టిలరీ నుంచి మద్యం తీసుకుంటూ నాణ్యమైన లిక్కర్ అంటూ ఊదరగొడుతుందని ఆరోపించారు. ఉచిత ఇసుక పేరుతో స్టాక్ యార్డులు దోచేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఇసుక పాలసీ పారదర్శకంగా ఉండేదని పేర్కొన్నారు. ఈ టెండర్ నిర్వహించి ప్రభుత్వానికి ప్రతి యేట రూ. 750 కోట్లు ఆదాయం తీసుకురాగా, నేడు ఆదాయం లేకుండా చేశారని వివరించారు. టెండర్లకు కేవలం రెండు రోజులు గడువు ఇచ్చి సొంతవాళ్లకు దోచిపెట్టారని ఆరోపించారు. ఏపీలో దోచుకో, పంచుకో, తినుకో పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజల ఆశలతో చెలగాటం ఆడారని, అబద్దాలకు రెక్కలు తొడిగారని విమర్శించారు. రూ. 10 వేలు జీతం అంటూ వాలంటీర్లను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 5 నెలలుగా సూపర్ సిక్స్ జాడే లేదని వెల్లడించారు. కనీసం బ్జడెట్ కూడా పెట్టలేని అసమర్థ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. ఓటు అన్ అకౌంట్‌తో ఇంత కాలం నడిచే ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడ లేదంటూ ఎద్దేవా చేశారు. ఇసుక, మద్యం,పేకాట క్లబ్బులు ఏ నియోజకవర్గంలో చూసినా విచ్చలవిడిగా కనిపిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యేకు, సీఎంకు ఇంత అంటూ కప్పం కట్టకుండా ఏ పని చేయలేని పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో అబద్దాలకు రెక్కలు కడతారని... ప్రజల ఆశలతో చెలగాటం ఆడతారని మండిపడ్డారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితిలో ఉంది... చేయాలని ఉన్నా... చేయలేకపోతున్న అని అంటారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి స్వరం వినపడకుండా చేస్తారు. మార్పు పేరుతో స్కాంలకు తెరలేపుతారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకకు సంబంధించి దారుణమైన స్కెచ్‌లు గీశారన్నారు. 141 నియోజకవర్గాలలో లారీ ఇసుక రూ. 20వేలు ఉందన్నారు. ముప్పై నియోజకవర్గాల్లో ముప్పైవేల పైనే ఉందన్నారు. గత ప్రభుత్వం కన్నా రెండు, మూడు రెట్లు ఇసుక రేట్లు పెరిగాయన్నారు. అధికారంలోకి రాగానే లెఫ్ట్ రైట్ దోచేశారని ఆరోపించారు. దసరా పండుగలో అందరూ నిమగ్నమై ఉంటే... రెండు రోజుల్లో 108 రీచ్‌లకు టెండర్ పిలిచారన్నారు. 'ఎవరైనా ఎప్పుడైనా ఇలా చేయడం చూశారా.. ఒక మాఫీయా తయారు అవ్వడం... ప్రభుత్వం దగ్గర ఉండి తమ వారి చేత దోపిడీ చేయించడం. ఆ తరువాత నీకు ఇంత... నాకు ఇంత అని పంచుకోవడం. 2014 నుంచి 2019 వరకు ఇదే పద్ధతి అమలు చేశారు. బీజేపీతో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి నిస్సిగ్గుగా దోపిడీ చేస్తున్నారు. వైసీపీ హయంలో కేంద్ర ప్రభుత్వ ప్లాట్ ఫాం మీద ఈ టెండర్లు పిలిచాం. పేరుకు మాత్రమే ఉచిత ఇసుక...ఎవరికి ఉచిత ఇసుక ఇస్తున్నారు. గతంలో వున్న రేటు కన్నా రెండు, మూడు రెట్లు ఎక్కువ రేటుకు ఇసుక అమ్ముతున్నారు' అంటూ జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# టూవీలర్‌పై నుంచి పడి టీచర్ మృతి

**వినుకొండ, అక్టోబర్ 18 :** పల్నాడు జిల్లా వినుకొండ మండలం గోకనకొండలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు మునగాల ధనలక్ష్మి(41) రోడ్డు ప్రమాదంలో మరణించారు. నాగులవరం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మృతురాలి భర్త నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా అద్దంకి చెందిన ధనలక్ష్మి మండలంలోని గోకన కొండ స్కూల్లో టీచరుగా పనిచేస్తున్నారు. ప్రతిరోజు టీచర్ ధనలక్ష్మి అద్దంకి నుండి గోకనకొండ స్కూలుకు వస్తారు. ఆర్టీసీ బస్సులో నాగులవరం వద్దకు వచ్చి అక్కడ ఉంచిన తన స్కూటీ వాహనంపై స్కూలుకు వెళ్తారు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు గత మూడు రోజుల క్రితం గోకన కొండ నుండి స్కూటీపై అద్దంకి వెళితూ చక్రాయపాలెం స్కూల్లో పార్క్ చేసి వెళ్లారు. శుక్రవారం గోకనకొండ స్కూలుకు బయలుదేరి తన స్కూటీ తీసుకుని వచ్చేందుకు చక్రాయపాలెం స్కూల్ వద్దకు ఉదయం 8:30 వెళ్ళగా స్కూలు తాళం తీయకపోవడంతో తోటి ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ద్విచక్ర వాహనం ఎక్కి గోకన కొండకు బయలుదేరారు. నాగులవరం గ్రామం వద్దకు రాగానే ఎదురుగా ఆర్టీసీ బస్సు రావడంతో ద్విచక్ర వాహనం మార్జిన్ దిగి రోడ్డుపై ఎక్కుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి రోడ్డుపై పడి తల వెనుక భాగం పగిలిపోయి అక్కడికక్కడే మృతి చెందారు.
మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు వినుకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏజెన్సీలో పెసా చట్టం నిబంధనలను పాటించాలి

### మద్యం దుకాణాలను గిరిజనులకే కేటాయించాలి
### సిఎం చంద్రబాబుకు సిపిఎం కార్యదర్శి లేఖ

**విజయవాడ, అక్టోబర్ 18 :** ఏజెన్సీ ఏరియాలో పెసా చట్టం నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, మద్యం దుకాణాలు స్థానిక ఆదివాసీలకు కేటాయించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలు లబ్దిదారుల ఎంపిక మరియు దుకాణాల ఏర్పాటుపై ప్రభుత్వ నోటిఫికేషన్ ను అనుసరించి గిరిజనేతరులు, స్థానికేతర గిరిజనులు ధరఖాస్తులు చేసుకున్నారు. గిరిజనేతరులు సిండికేట్లుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దు జిల్లాల నుండి షాపులు దక్కించుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40 దుకాణాలకు గాను సుమారు 2200 ధరఖాస్తులు ఆశావాహులు చేసుకున్నారు. దుకాణ లబ్దిదారుల ఎంపిక విషయంలో పెసా చట్టం నిబంధనలను ఉల్లంఘించారు. ఏజెన్సీ చట్టాలను ప్రభుత్వం గౌరవించలేదు. ఏజెన్సీ ప్రాంతంలో పైసా గ్రామసభకు లోబడి మద్యం దుకాణాలు నిర్వహించాలని ఏ.పి. పెసా రూల్స్ పేర్కొన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీల ఆచారం, సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక న్యాయం మరియు మతపరమైన పద్దతులు, సామాజిక వనరులు నిర్వహణ, పరిరక్షణ, సాంప్రదాయ పద్ధతులలో వివాదాలు పరిష్కరించుకోవడానికి పెసా చట్టం ప్రకారం, అధికారాలను అమలు చేసుకోవడంతో పాటు లబ్దిదారులను ఎంపిక చేయు అధికారం, మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడం, రద్దుచేయడం అంతిమ అధికారాలు పెసా గ్రామసభకు మాత్రమే కలిగివున్నది. ఇట్టి విషయంలో పెసా గ్రామసభ ఆమోదం, తీర్మానం అత్యంత కీలకమైనది. అందువల్ల చట్టవిరుద్ధంగా ఏజెన్సీ ఏరియాలో అమలు చేస్తున్న మద్యం షాపులు వేలం రద్దు చేయాలని కోరుతునట్లు పేర్కొన్నారు. పెసా గ్రామసభకు మద్యం దుకాణాలు వినియోగం, అనుమతి విషయంలో చట్టం ప్రత్యేకమైనది, అంతిమమైనది. కావున పెసా చట్టం సెక్షన్ 4 క్లాజ్ డి.ఎన్ ప్రకారం గ్రామసభకు శాసనపరమైన స్వయంపాలన అధికారం కలిగివున్నది. స్థానిక గ్రామసభ పరిధిలోనే స్థానిక గిరిజనులకు మాత్రమే మంజూరు చేయాలని, వీటిని అనుసరించి ఏజెన్సీ గ్రామ ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, కట్టుబాట్లు ప్రకారం మద్యం దుకాణాల కోసం వచ్చిన ధరఖాస్తులను పరిశీలనచేసి గ్రామసభ పరిధిలోనే లబ్దిదారులను ఎంపిక చేయాలి.

# 22, 23 తేదీలలో అమరావతి డ్రోన్ సమ్మిట్

### అధికారులతో సమీక్షించిన సిఎస్ నీరబ్ కుమార్

**అమరావతి, అక్టోబర్ 18 :** డ్రోన్ సమ్మిట్‌పై వివిధ శాఖల సెక్రెటరీలు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లతో ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 22, 23 తేదీలలో అమరావతి డ్రోన్ సమ్మిట్ జరగనుంది. డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ కావడంతో ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో 5500కు పైగా డ్రోన్లను వినియోగించనున్నారు. డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లను స్పెషల్ చీఫ్ సెక్రటరీ సురేష్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. 14 రకాల థీమ్స్‌తో డ్రోన్ సమ్మిట్‌ను అమరావతిలో నిర్వహించనున్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



# ఇప్పటికైనా వాస్తవాలు రాయండి

## తన న్యాయ పోరాటం ఆగదన్న లోకేశ్

**విశాఖపట్నం, అక్టోబర్ 18 :** జగన్‌కు చెందిన సాక్షి మీడియా ఇప్పటికైనా వాస్తవాలు ప్రజలకు చెప్పాలని కోరుతున్నామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. సాక్షి పత్రిక 2019లో తన పైన తప్పుడు రాతలు రాశారని మండిపడ్డారు. రూ. 75కోట్ల పరువు నష్టం దావా వేశానని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విశాఖ కోర్టుకు హాజరయ్యారు. ప్రజలపై భారంపడేలా ప్రభుత్వ వాహనాలు.. ఎకామిడేషన్ గాని వినియోగించలేదని చెప్పారు. తమకు ప్రజలు అవకాశం ఇచ్చారని.. ప్రజల భవిష్యత్తు కోసం పనిచేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. తాము ప్రజా అవసరాల కోసమే వాటిని వినియోగించామని.. తమ సొంతం అవసరాలకు వేటిని వినియోగించుకోలేదని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తమ పోరాటం ఇకపైనా కొనసాగుతుందని.. న్యాయ-పోరాటంలో విజయం సాధిస్తామనే నమ్మకం తమకు ఉందని అన్నారు. సాక్షిలో ఇప్పటికీ మార్పు రాలేదన్నారు. గతంలో తమపైన చేసిన ఒక్క ఆరోపణ కూడా నిరూపించలేకపోయారని అన్నారు. తప్పుడు రాతలు రాస్తే తాము వదిలిపెట్టమని హెచ్చరించారు. ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తే తాము కేసులు పెడతామని వార్నింగ్ ఇచ్చారు.. దుష్ప్రచారం చేయొద్దని.. అదే విజయవాడ వరదల సమయంలో జరిగిందని అన్నారు. చట్టాలు ఉల్లంఘించిన వారిపైన రెడ్ బుక్ పనిచేస్తుందని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయని.. మాదొక పెద్ద కుటుంబం చిన్న చిన్న సమస్యలుంటే వాటిని మాట్లాడుకుని సరి చేసుకుంటాం. టీసీఎస్ గేమ్ చేంజర్?గా మారుతుంది. వంద రోజులు లోపు కొబ్బరికాయ కొడతాం. విశాఖ స్టీల్ ఎలాంట్ కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు ప్రవేటికరణ జరగదు. రూ. 500 కోట్లతో ఒక వ్యక్తి ప్యాలెస్ కట్టుకున్నారు .. దానిని ఏం చేయమంటారు చెప్పండి.. హైకోర్టు బెంచ్ కర్నూల్‌లో ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పాం అది చేస్తాం. విశాఖపట్నంలో ప్రతిపాదన మొదటిసారి వచ్చింది. అన్ని శాఖలను స్టీమ్ లైన్ చేయడానికి ఎకనామిక్ బోర్డ్ ఏర్పాటు చేస్తున్నాం.. రీజనల్ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేస్తాం... మేము ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం.. మాకు కొంత సమయం ఇవ్వాలి‘ అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



# రోజూ గుప్పెడు బాదం తింటే..

నిత్యం బాదం తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్యులు చెబుతున్నారు. బాదంను సూపర్‌ఫుడ్ అని పిలుస్తారు. దీనిలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ ఇ, ఫైబర్, ప్రొటీన్, ఖనిజాలు చాలా ఉంటాయి. ఇందులో ఉండే మోనోశాకరైడ్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఉపయోగపడతాయి. గుప్పెడు బాదాన్ని మీ డైట్‌లో చేర్చుకుంటే. చురుగ్గా మెదడు.. నిత్యం కొన్ని బాదం పప్పులను మీ డైట్‌లో చేర్చుకుంటే మెదడు చురుగ్గా మారుతుంది. మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఆలోచన సామర్థ్యం, మానసిక స్థైర్యం పెరుగుతుంది. గుండెకు బలం.. బాదం ఈ కాలంలో ప్రతి రోజూ తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు అందుతాయి. ఇందులోని సంతృప్త కొవ్వులు తక్కువగా ఉండి, మోనోశాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరిస్తుంది. మెదడు పనితీరు.. బాదంలోని విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడంట్లు, ఒమేగా 3, ఫ్లాటీ యాసిడ్స్ తో సహా అన్ని పోశకాలు మెదడు పనితీరులో కీలకంగా పనిచేస్తాయి. తెలివి తేటలను పెంచడంలోనూ బాదం మెరుగ్గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తి.. బాదంలో ఉండే విటమిన్లు, పోషకాలు జలుబుస ఫ్లూ వంటి లక్షణాలను దూరం చేయడంలో సహకరిస్తుంది. చాలా రకాల వ్యాధులతో పోరాడేందుకు శీతాకాలంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు సహకరిస్తుంది. బరువు తగ్గడంలోనూ.. క్యాలరీలు ఎక్కువగా ఉన్న బాదాన్ని తీసుకోవడం వల్ల బరువును తగ్గించడంలో సహకరిస్తుంది. బాదంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు సంతృప్తిగా ఉన్నాయి. ఇవి అతిగా తినే అలవాటును తగ్గించడంలో, బ్యాలెన్స్ డైట్ తీసుకునే విధంగా ప్రోత్సహిస్తాయి. ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియ.. బాదం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం. ఇది జీర్ణ క్రియకు సహకరిస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ కంటెంట్ ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. చర్మం నిగారింపు.. బాదంపప్పులో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు, చర్మాన్ని నిగారింపుతో, కాంతి వంతంగా ఉంచేందుకు సహకరిస్తాయి. మెరిసే చర్మం కావాలంటే రోజూ నాలుగు నుంచి ఆరు బాదం పప్పులను నీటిలో రాత్రి నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

# ఆసక్తికరంగా మారుతున్న వయనాడ్

## ప్రియాంకపై పోటీకి ఖుష్బూను దింపే యోచనలో బిజెపి



**తిరువనంతపురం, అక్టోబర్ 18 :** కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీపై నటి ఖుష్బూ ను పోటీకి దించాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వాయనాడ్‌తోపాటు, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీచేసి రెండ చోట్ల విజయం సాధించారు. దాంతో వాయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలో దించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకాగాంధీపై నటి కుష్బూ సుందర్‌ను బరిలో దించాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై కుష్బూ సుందర్ స్పందించారు. ఎన్నికల వేళ ఇలాంటి పుకార్లు వస్తూనే ఉంటాయన్నారు. ఇది కూడా పుకారే అని చెప్పారు. అయితే ఒకవేళ పార్టీ ఆదేశిస్తే తాను ప్రియాంకాగాంధీపై పోటీ చేయడానికి సిద్ధమేనని తెలిపారు. కాగా వాయనాడ్ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగనుంది. ఎందుకంటే అక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీ కూడా బలమైన అభ్యర్థిని బరిలో దించింది. తమ అభ్యర్థి సత్యన్ మొఖేరీ బరిలో దిగుతారని ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. కాగా వాయనాడ్ లోక్‌సభ స్థానానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది.

# వయనాడ్‌లో రంగంలోకి సిపిఐ అభ్యర్థి

## ప్రియాంకపై పోటీ పడనున్న సత్యన్ మోకెరి

**తిరువనంతపురం, అక్టోబర్ 18 :** వయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయనున్న ప్రియాంక గాంధీపై సిపిఐ అభ్యర్థిని నిలపనుంది. కేరళలోని వాయనాడ్ నుంచి ప్రియాంక పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. వామపక్షాలు సీనియర్ సిపిఐ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు సత్యన్ మోకెరి(70)ని పోటీకి నిలబెట్టింది. రాహుల్ గాంధీ తన వాయనాడ్ సీటును ఖాళీ చేయడంతో ఆ సీటుకు ఇప్పుడు ఉపఎన్నిక జరుగబోతున్నది. అయితే గమనించాల్సిన విశేషమేమిటంటే ఇది ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేస్తున్న ఎన్నికల ఘట్టం. సిపిఐ స్టేట్ కౌన్సిల్ గురువారం సమావేశమై సత్యన్ మోకెరి విషయంలో నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ‘ మోకెరి పూర్తి స్థాయిలో పోటీపడతారు. ఆయన దేశంలో జరిగిన అనేక రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. మేము సీనియర్ రైతు నాయకుడిని ఎల్ డిఎఫ్ అభ్యర్థిగా వాయనాడ్ నుంచి నిలబెడుతున్నాము‘ అన్నారు. మోకెరి ప్రస్తుతం ఆల్ ఇండియా కిసాన్ సభకు జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. అది సిపిఐ రైతు విభాగం. పైగా మోకెరి కొజికోడ్ జిల్లాకు చెందిన స్థానిక వాసి. ఆయన 1987 నుంచి 2001 వరకు మూడుసార్లు శాసనసభ్యుడిగా పనిచేశారు. ఆయన నందపురం అసెంబ్లీ సీటు కు ప్రాతినిధ్యం వహించారు. మోకెరి పార్టీ విద్యార్థి విభాగం 'ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్' నుంచి పార్టీలో చేరారు. ఆయన 'స్టేట్ అగ్రికల్చరల్ డెట్ రిలీఫ్ కమిషన్' సభ్యుడిగా కూడా పనిచేశారు. మోకెరి 2014లో కూడా వాయనాడ్ నుంచి లోక్ సభకు పోటీ చేశారు.

నాడు ఆయన కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ ఎం.ఐ. షానవాస్ చేతిలో 20870 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆయన తన ప్రచారం శనివారం నుంచి కొనసాగిస్తానన్నారు. ‘వాయనాడ్ ప్రజలు ఎల్లప్పుడూ వామపక్ష ఉద్యమానికి తోడుగా నిలబడ్డారు. మేము రాజకీయ విధానంలోనే ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లడుగుతాము‘ అన్నారు.

# పసిడి ధరలు పెరుగుదల కారణాలు



**ముంబై :** భారత్‌లో బంగారం ధరలు గురువారం చరిత్రలో తొలిసారిగా ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో పది గ్రాముల బంగారం ధర రూ. 76,899 వద్ద ట్రేడవుతున్నది. అయితే, బంగారం పెరుగుదలను కారణాలు అనేకం ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇందులో ప్రధానంగా సెంట్రల్ బ్యాంకుల వైఖరి, బాండ్ ఈల్డ్‌లను తగ్గించడం, పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కారణాలని పేర్కొంటున్నారు. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ మాట్లాడుతూ బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరుకునేందుకు సెంట్రల్ బ్యాంకుల దృక్పథం, బాండ్ ఈల్డ్‌ల తగ్గింపుతో బులియన్ మార్కెట్‌లో డిమాండ్ పెరిగి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధర రూ. 76,899 ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకిందన్నారు. ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది మరోసారి వడ్డీ రేట్లను తగ్గించవచ్చని భావిస్తున్నారు. గత నెలలో వడ్డీ రేట్లలో కోత విధించిన విషయం తెలిసిందే. నవంబర్‌లోనూ 25 బేసిస్ పాయింట్లు కోత పెట్టే అవకాశం ఉందని అంచనా. ఇంకా అమెరికా అధ్యక్ష ఎన్నికలు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యం ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు పెరిగాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు పెరుగుతున్నాయని కొటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనాట్ చైనేవాలా తెలిపారు. యూఎస్ ట్రెజరీ దిగుబడులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య కామెక్స్‌లో బంగారం ధరలు పెరిగాయన్నారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు.. లెబనాన్‌లోని హిజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడుల తర్వాత కామెక్స్‌లో బంగారం 0.5శాతం పెరిగి ఔన్స్‌కు 2,691.30 వద్ద ముగిసిందని చెప్పారు. బంగారం అదే ట్రెండ్‌ను కొనసాగిస్తే ప్రారంభ సెషన్‌లో 2,700.60 డాలర్లకు చేరుకుందన్నారు. త్వరలో జరుగబోయే అమెరికా ఎన్నికలపై అనిశ్చితి, కీలక ఆర్థిక డేటా అంచనాల కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయన్నారు.

# ఆప్ నేత సత్యేంద్ర జైన్‌కు భారీ ఉరట

## రెండేళ్ల తరవాత ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 18 :** ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం ఢిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ. 4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికా రులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ. 4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు గత నెల సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా.. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17 నెలల పాటు జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభిం చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్ కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# పోలీస్ తరహాలో ఆర్‌బిఐ తీరు ఉండదు : గవర్నర్

**ముంబయి, అక్టోబర్ 18 :** పోలీసుల మాదిరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవహరించలేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. తమకంటూ పరిమితులు ఉన్నాయని అన్నారు. కానీ, ఫైనాన్షియల్ మార్కెట్‌పై మాత్రం గట్టి నిఘా ఉంచడంతోపాటు అవసరమైనప్పుడు నియంత్రణ చర్యలు తీసుకుంటుందన్నారు. నవీ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ సహా నాలుగు సంస్థలు రుణాలు మంజూరు చేయకుండా ఆంక్షలు విధించిన మరుసటి రోజు ఆర్‌బీఐ చీఫ్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరైన సచిన్ బన్సల్‌కు చెందిన నవీ ఫిన్‌సర్వ్ లిమిటెడ్‌తో సహా నాలుగు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలపై ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. అక్టోబర్ 21 నుంచి కొత్త రుణాలను మంజూరు, పంపిణీ చేయొద్దని ఆదేశించింది. వెయిటెడ్ యావరేజ్ లెండింగ్ రేట్ ఎక్కువగా ఉండటం, వడ్డీరేట్లు పరిమితికి మించి అధికంగా వసూలు చేస్తున్నాయని గమనించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

# ఉచిత ఇసుక విధానంలో మార్పులు

**అమరావతి, అక్టోబర్ 18 :** ఏపీలో ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేస్తూ గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్‌మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక అవసరాలకు రీచ్‌ల నుంచి గతంలో ఎడ్లబండ్ల ద్వారానే ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఉండేది. ప్రస్తుతం రీచ్‌ల నుంచి ఎడ్లబండ్లతో పాటు ట్రాక్టర్లలో కూడా ఇసుక తీసుకెళ్లేందుకు అనుతిస్తూ ప్రభుత్వం ఇసుక విధానంలో మార్పులు చేసింది. ఉచిత ఇసుకపై సమీక్షించిన సీఎం చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# శ్రీశైలం దేవస్థానం ఈవో పెద్దిరాజును బదిలీ

**అమరావతి, అక్టోబర్ 18 :** శ్రీశైలం దేవస్థానం ఈవో పెద్దిరాజును బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన్ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీశైలం ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న ఇ.చంద్రశేఖర్‌రెడ్డిని దేవస్థానం ఇన్చార్జి ఈవోగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. రెవెన్యూశాఖ నుంచి వచ్చిన పెద్దిరాజు డిప్యుటేషన్‌పై ఏడాదిగా శ్రీశైలం ఆలయ ఈవోగా పనిచేస్తున్నారు.



# రానున్న 48 గంటల్లో బంగాళఖాతంలో అల్పపీడనం

## వాతావరణ వాఖ హెచ్చరిక..

**విశాఖపట్టణం, అక్టోబర్ 18 :** తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న వేళ మరో రెండు రోజుల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ఈ అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు... మరికొన్ని ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మధ్య బంగాళాఖాతం, అండమాన్-నికోబార్ దీవుల సమీపంలో ఈ నెల 20వ తేదీన ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది. ఇది మరో 48 గంటల్లో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఇది మయన్మార్, థాయిలాండ్ మీదుగా మధ్య అండమాన్‌లోకి ప్రవేశించనుందని వివరించింది. అనంతరం గల్ఫ్ ఆఫ్ మాంటబాన్, అరకాన్ కోస్ట్ గుండా వెళ్లనుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడన ద్రోణి తీవ్ర తుపాను మారి.. బంగాళాఖాతం మధ్య నుంచి వాయువ్య దిశగా పయనిస్తుందంది. ఇది తిరిగి అక్టోబర్ 22 తెల్లవారుజాము వరకు తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం లేకపోలేదని వాతావరణ శాఖ పేర్కొంది. ఇది అక్టోబర్ 23వ తేదీ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరే అవకాశం ఉందని.. అయితే, దీని ప్రభావం అధికా శాతం సముద్రంలోనే కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఇక ఇది 24వ తేదీ నాటికి వాయుగుండంగా మారవచ్చునని చెప్పంది. అయితే ఇది తీవ్ర తుపానుగా మారుతుందా? అనేది ప్రస్తుతం అంచనా అయితే వేయలేమని పేర్కొంది. ఒక వేళ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుపానుగా మారితే మాత్రం ఈ సీజన్‌లో ఇది తొలి తుపాను అవుతుందని పేర్కొంది. ఈ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మయన్మార్ తీర ప్రాంత జిల్లాలపై ప్రభావం అధికంగా చూపే అవకాశముందంది. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవచ్చునని వివరించింది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు జారీ చేసింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది. అయితే అండమాన్ నికోబార్ తీరంలో ఏర్పడే అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.



# మూడోరోజు ముగిసిన ఆట

- రాణించిన కోహ్లీ, రోహిత్, సర్ఫరాజ్
- రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులు చేసిన భారత్
- 402 పరుగుల భారీ స్కోరు చేసిన న్యూజిలాండ్

భారత్ ముందు న్యూజిలాండ్ 356 పరుగుల భారీ ఆధిక్యం 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా.. భారత్-న్యూజిలాండ్ మధ్య మొదటి మ్యాచ్ జరుగుతోంది. తొలి టెస్టులో భారత్ ఎదురొడ్డుతుంది. కాగా.. నేడు మూడో రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేసింది. ప్రస్తుతానికి భారత్ 125 పరుగుల వెనుకంజలో ఉంది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. కోహ్లీ (70), సర్ఫరాజ్ (70లి) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ (52) హాఫ్ సెంచరీతో రాణించాడు. జైస్వాల్ (35) పరుగులు చేశాడు. మూడో రోజు ఆట ముగుస్తుందనగా.. అప్పటి వరకూ నిలకడగా ఆడిన విరాట్ కోహ్లీ ఔటయ్యాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఎట్టకేలకు బ్యాట్ ఝులిపించాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. తనదైన ట్రేడ్ మార్క్ షాట్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగులే చేసిన రోహిత్ శర్మ.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో 63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్ సాయంతో 52 పరుగులు చేశాడు. అయితే ఈ హాఫ్ సెంచరీని హిట్ మ్యాన్ తనదైన శైలిలో పూర్తి చేశాడు. ఫియర్‌లెస్ గేమ్‌తో వరుసగా 4, 6, 4 బాది 59 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. మ్యాట్ హెన్రీ వేసిన 21వ ఓవర్‌లో మూడో బంతిని కవర్స్ వైపు బౌండరీ బాదిన రోహిత్..



మరుసటి బంతిని తన ట్రేడ్ మార్క్ పుల్ షాట్‌తో మిడ్ వికెట్ దిశగా సిక్సర్ తరలించాడు. తర్వాతి బంతిని కూడా పుల్‌షాట్‌తో లెగ్ సైడ్ బౌండరీ కొట్టాడు. ప్రస్తుతం ఈ హ్యాట్రిక్ బౌండరీలకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు రోహిత్ శర్మపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'ఏం గుండెరా అది.. వరుస బౌండరీలతో హాఫ్ సెంచరా?' అంటూ కామెంట్ చేస్తున్నారు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ల్లో తీవ్రంగా నిరాశపరిచిన రోహిత్.. కీలక సమయంలో ఫామ్‌లోకి వచ్చాడు. సాధికారకమైన బ్యాటింగ్‌తో సెంచరీ చేసేలా కనిపించిన రోహిత్.. దురదృష్టవశాత్తు అజాజ్ పటేల్ వేసిన మరుసటి ఓవర్‌లోనే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అజాజ్ పటేల్ వేసిన బంతిని రోహిత్ చక్కగా డిఫెన్స్ చేసాడు. కానీ పిచ్ అయిన బంతి వికెట్లను తాకేసింది. రోహిత్ శర్మ అప్రమత్తమైనప్పటికీ లాభం లేకపోయింది. ఈ అనూహ్య ఘటనకు అంతా అవాక్కయ్యారు. రోహిత్ శర్మ అయితే తలపట్టుకున్నాడు. బాధగా క్రీజును వీడాడు. అజాజ్ పటేల్



వేసిన 22వ ఓవర్‌లో ఈ దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఆజాజ్ పటేల్ ఆఫ్ స్టంప్ లెంగ్త్‌లో వేసాడు. రోహిత్ దాన్ని ఫార్వర్డ్ డిఫెన్స్ చేశాడు. కానీ ఔట్ సైడ్ ఎడ్జ్ అయిన బంతి ప్యాడ్స్-బ్యాట్ మధ్య ఉన్న ఖాళీ నుంచి వెళ్లి వన్ స్టెప్ తీసుకోని నిదానంగా వికెట్లు వైపు కదిలింది. రోహిత్ అప్రమత్తమయ్యే లోపే వికెట్లను తాకేసింది. రోహిత్ వెనుదిరిగినా.. విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్ నిలకడగా ఆడుతున్నారు. ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర(134) సెంచరీ చేయగా.. టీమ్ సౌథీ(65) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బుమ్రాకు ఓ వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే. దాంతో న్యూజిలాండ్‌కు 356 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో 9 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనతను అందుకున్న భారత నాలుగో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. న్యూజిలాండ్ బౌలర్ విలియమ్ వేసిన 42 ఓవర్‌లో సింగిల్ తీసిన కోహ్లీ టెస్ట్‌ల్లో 9000 పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. 53 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఫీట్ సాధించాడు. టీమిండియా తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో సచిన్ టెండూల్కర్(15921), రాహుల్ ద్రవిడ్(13265), సునీల్ గవాస్కర్(10122) విరాట్ కోహ్లీ కన్నా ముందున్నారు. అయితే 9వేల పరుగుల మైలురాయిని అందుకున్న స్లోయెస్ట్ బ్యాటర్‌గా కోహ్లీ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. కోహ్లీ 197 ఇన్నింగ్స్‌ల్లో 9వేల పరుగుల మైలురాయిని అందుకుంటే.. రాహుల్ ద్రవిడ్ 176 ఇన్నింగ్స్‌ల్లో, సచిన్ టెండూల్కర్ 179 ఇన్నింగ్స్‌ల్లో, సునీల్ గవాస్కర్ 192 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించారు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక 50 ప్లస్ రన్స్ చేసిన రెండో బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇప్పటి వరకు 596 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ 221 సార్లు 50 ప్లస్ రన్స్ చేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 264 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. నెంబర్-3లో విరాట్ కోహ్లీకి ఇదే ఫస్ట్ హాఫ్ సెంచరీ కావడం విశేషం. ఈ టెస్ట్‌కు ముందు విరాట్ కోహ్లీ మూడో స్థానంలో 6 మ్యాచ్‌లు ఆడి 97 పరుగులే చేశాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ డకౌటయ్యాడు. దాంతో అతన్ని మూడో స్థానంలో పంపించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఖాన్‌తో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగులు జోడించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా పోరాడుతోంది. 356 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగులు చేసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(63 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 52), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(102 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 70), సర్ఫరాజ్ ఖాన్(78 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 70 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. సెంచరీ దిశగా సాగిన విరాట్ కోహ్లీ.. మూడో రోజు ఆటలోని చివరి బంతికి కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. గ్లేన్ ఫిలిప్స్ ఓ వికెట్ పడగొట్టాడు. టీమిండియా ఇంకా 125 పరుగుల వెనుకంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకు ఆలౌటవ్వగా.. న్యూజిలాండ్ 402 పరుగుల భారీ స్కోర్ చేసిన విషయం తెలిసిందే.






# సొంతగడ్డపై పాకిస్థాన్ ఎట్టకేలకు విజయం

సొంతగడ్డపై పాకిస్థాన్ ఎట్టకేలకు విజయం సాధించింది. 11 టెస్ట్‌ల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లండ్‌తో శుక్రవారం ముగిసిన రెండో టెస్ట్‌లో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచింది. పాకిస్థాన్ స్పిన్నర్లు నోమన్ అలీ, సజీద్ ఖాన్ 20 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ ఏడు వికెట్లు తీస్తే.. నోమన్ అలీ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు తీస్తే.. సాజిద్ ఖాన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఈ ఇద్దరూ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 52 ఏళ్ల తర్వాత ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఇద్దరు బౌలర్లే 20 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. 1972 యాషెస్ సిరీస్‌లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్లు డెన్నిస్ లిల్లీ, బాబ్ మాస్సీ తొలిసారి ఈ ఘనతను అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 366 పరుగులు చేసింది. యువ ప్లేయర్ కమ్రాన్ గులామ్(118) సెంచరీతో చెలరేగగా.. సయీమ్ ఆయుబ్(77) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్‌లీచ్(4/114) నాలుగు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్(3/50) మూడు వికెట్లు పడగొట్టాడు. మాథ్యూ పాట్స్ రెండు వికెట్లు తీయగా.. షోయబ్ బషీర్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగులకు ఆలౌటైంది. బెన్ డక్కెట్(114) ఒక్కడే సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో సాజిద్ ఖాన్(7/111) ఏడు వికెట్లు తీయగా.. నోమన్ అలీ(3/101) మూడు వికెట్లు పడగొట్టాడు. 75 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ 221 పరుగులు చేసింది. సల్మాన్ అఘా(63) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్(4/66) నాలుగు, జాక్ లీచ్(3/67), బ్రైడన్ కార్స్(2/29) రెండు వికెట్లు పడగొట్టారు. 297 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 144 పరుగులకు కుప్పకూలింది.



# ఐపీఎల్ 2025కి ధోనీ దూరం!

టీమిండియా దిగ్గజ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ అప్‌కమింగ్ ఐపీఎల్ సీజన్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆడే విషయంపై ధోనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) వర్గాలు పేర్కొన్నాయి. జట్టులో కొనసాగే విషయంపై ధోనీని సంప్రదించినా.. అతను అందుబాటులోకి రాలేదని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ తెలిపారు. ధోనీని కలిసి అతని అభిప్రాయం తెలుసుకున్న తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని కాశీ విశ్వనాథ్ చెప్పారు. ధోనీ కోసమే చెన్నై సూపర్ కింగ్స్ బీసీసీఐపై ఒత్తిడి చేసింది. పక్కకు పెట్టిన ఓ పాత ఐపీఎల్ నిబంధనను మళ్లీ అమలు చేసేలా చేసింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు భారత దేశవాళీ క్రికెట్‌కు దూరమై ఐదు సంవత్సాలు పూర్తయిన ఆటగాళ్లను అనామక ఆటగాళ్లుగా పరిగణించే పాత రూల్‌ను సీఎస్‌కే ఒత్తిడి మేరకు బీసీసీఐ మళ్లీ ప్రవేశపెట్టింది. దాంతో చెన్నై సూపర్ కింగ్స్‌కు ధోనీని అనామక ఆటగాడిగా రూ. 4 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకునే వెసులుబాటు కలిగింది. ధోనీ కోసమే ఈ రూల్‌ను మళ్లీ ప్రవేశపెట్టినట్లు కూడా జోరుగా ప్రచారం జరిగింది. దాంతో ఐపీఎల్ 2025 సీజన్ ధోనీ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ కాశీ విశ్వనాథ్ వ్యాఖ్యలు ధోనీ అభిమానుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం 43 ఏళ్ల వయసులో ఉన్న ధోనీ.. మోకాలి నొప్పితో బాధపడుతున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన వెంటనే ముంబైలో సర్జరీ కూడా చేసుకున్నాడు. కానీ అతను పూర్తి ఫిట్‌గా లేడనే వార్తలు వస్తున్నాయి. మునపటిలా వికెట్ కీపింగ్ చేయకపోవడంతో పాటు రన్నింగ్ చేయలేకపోతున్నాడని, వయసు రీత్యా వచ్చిన సమస్యలని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ వీడ్కోలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, రిటెన్షన్ రూల్స్ వచ్చిన తర్వాతే ఆడేది? ఆడనది చెబుతానని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ధోనీ చెప్పుకొచ్చాడు. బీసీసీఐ ఇప్పటికే రిటెన్షన్ రూల్స్ ప్రకటించడంతో పాటు ఐపీఎల్ 2025 మెగా వేలాన్ని నవంబర్ 30న నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. టీమ్స్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లు పెంచిన బీసీసీఐ.. ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలంటే వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు, రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 4 కోట్లు చెల్లించాలని పేర్కొంది. గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను, ఇద్దర్నీ అనామక ప్లేయర్లను తీసుకోవాలని పేర్కొంది. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని ఫ్రాంచైజీలను ఆదేశించింది. అయితే ధోనీ నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో రిటెన్షన్ లిస్ట్‌పై సీఎస్‌కే మల్లగుల్లాలు పడుతోంది.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time మూవీ టైమ్



# రోలెక్స్ పాత్ర ఆధారంగా మూవీ


## హీరో సూర్య ఆసక్తికర విషయం వెల్లడి

కమల్ హాసన్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' చిత్రంలో సూర్య పోషించిన 'రోలెక్స్'పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మాదకద్రవ్యాల గ్యాంగ్‌లీడర్‌గా సినిమా లక్లైమాక్స్‌లో ఆయన పండించిన విలనిజం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. రోలెక్స్ పాత్రను ఆధారంగా చేసుకొని ఒక పూర్తిస్థాయి సినిమాను తెరకెక్కిస్తానని లోకేశ్ ఇప్పటికే ప్రకటించారు. ఈనేపథ్యంలోనే 'కంగువా' ప్రమోషన్స్‌లో 'రోలెక్స్' మూవీ గురించి సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను నటించిన ఓ సినిమాతో దీనికి సంబంధం ఉంటుందన్నారు. '1986లో విడుదలైన 'విక్రమ్'తో 2022లో వచ్చిన 'విక్రమ్'కు ఏవిధంగా లింక్ ఉందో అదేవిధంగా 'రోలెక్స్'కూ నేను నటించిన ఒక సినిమాతో కనెక్షన్ ఉంటుంది' అని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ సినిమా ఏమై ఉంటుందా? అని 'ఎక్స్' వేదికగా పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువా'. శివ దర్శకుడు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇందులో సూర్య మూడు విభిన్న లుక్స్‌లో కనిపించనున్నారని సమాచారం. దిశాపటానీ కథానాయిక. బాబీ దేవోల్ కీలకపాత్ర పోషించారు. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటివరకు తెరపైకి రాని ఓ కొత్త కాన్సెప్ట్‌లో దీనిని చిత్రీకరించినట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దాదాపు రూ.2000 కోట్లు వసూలుచేస్తుందని నిర్మాత ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ముంబయిలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు సూర్య. సినిమా విశేషాలు, కొత్త ప్రాజెక్ట్ వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగానే 'రోలెక్స్' గురించి మాట్లాడారు.లోకేశ్ కనగరాజ్ ప్రస్తుతం 'కూలీ' పనుల్లో బిజీగా ఉన్నారు. రజనీకాంత్ హీరోగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమా తర్వాత తాను ఎల్‌సీయూ హీరోలందరితో కలిసి అదిరిపోయే మూవీ చేయాలనుకుంటున్నానని ఇటీవల చెప్పారు. 'విక్రమ్'ని అద్భుతంగా పూర్తి చేసేందుకు 'రోలెక్స్' సీన్స్ క్రియేట్ చేశా. ఆ పాత్రకు వచ్చిన క్రేజ్ దృష్టిలోఉంచుకొని 'రోలెక్స్'పై ఒక స్టాండలోన్ మూవీ చేయాలనుకుంటున్నా. 'కూలీ' పూర్తి చేసిన తర్వాత, ఒఅజలోని హీరోలందరితో పీక్ ఎల్‌సీయూ మూవీ చేయనున్నా' అని తెలిపారు.

# అర్థం చేసుకునే.. ఓ మంచి భర్త కావలెను

నటి శృతి హాసన్ తన పార్టనర్‌పై ఆసక్తికర పోస్ట్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నటి శ్రుతిహాసన్ తన సినిమా అప్‌డేట్‌లతో పాటు వ్యక్తిగత విషయాలను పంచుకుంటుంటారు. సోషల్ మీడియాతో పాటు వరుస ఇంటర్వ్యూల్లోనూ సందడి చేస్తుంటారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పారు. ఆదర్శవంత మైన భాగస్వామి తన పార్ట్‌నర్‌తో సరదాగా ఉండాలన్నారు. ఎప్పుడూ జోక్స్ వేసి నవ్వించాలన్నారు. సృజనాత్మకంగా ఉండాలని ఇతరుల్లో స్ఫూర్తినింపే ఆలోచనలు కలిగిఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇటీవల శ్రుతి తన బాయ్‌ఫ్రెండ్‌కు బ్రేకప్ చెప్పిన విషయం తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా' అని ఓ నెటిజన్ అడగ్గా.. దానికి శ్రుతి సమాధానమిచ్చారు. 'నాకు ఈతరహా ప్రశ్నలు నచ్చవు. కానీ, చెబుతున్నాను. ఇప్పుడు నేను సింగిలే. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నా. ప్రస్తుతానికి పనిలో మునిగిపోయాను. జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నా' అని తెలిపారు. దిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శ్రుతి హాసన్ ప్రేమలో ఉన్నట్లు నాలుగేళ్ల క్రితం ప్రకటించారు. ఇటీవల ఆయనతో బ్రేకప్ విషయాన్ని ధ్రువీకరిస్తూ పోస్ట్ పెట్టారు 'ఇదొక క్రేజీ ప్రయాణం. ఇందులో నాగురించి నేను ఎన్నో విషయాలు తెలుసుకున్నా. ఇతరుల గురించీ అర్థం చేసుకున్నా' అని పేర్కొన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం శ్రుతి 'డకాయిట్'లో నటిస్తున్నారు. అడివిశేష్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. అలాగే రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రానున్న 'కూలీ'లోనూ నటిస్తున్నారు. అలాగే సూపర్‌హిట్ చిత్రం 'సలార్'కు కొనసాగింపుగా రానున్న 'సలార్ శౌర్యంగపర్వం'లో నటించనున్నారు. త్వరలో ఇది పట్టాలెక్కనుంది.






# గేమ్‌ఛేంజర్‌లో పాట కోసం 20 కోట్లు ఖర్చు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్' దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్. 2025లో సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే ఫిల్మ్ మేకర్స్ 'జరగండి జరగండి', 'రా మచ్చా మచ్చా' సాంగ్స్ రిలీజ్ చేసి అభిమానుల్లో హైప్ పెంచారు. నెక్ట్స్ ఓ మెలోడీ సాంగ్‌ని రిలీజ్ చేయబోతున్నారు. గ్రాండ్ విజువల్స్‌తో చిత్రీకరించిన ఈ పాటను నిర్మించటానికి నాలుగు చిన్న సినిమాలను నిర్మించే బడ్జెట్‌లో చేశారట. దీంతో అందరు నోటిపై వేలేసిన.. డైరెక్టర్ శంకర్‌కి ఇది మామూలు విషయం. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన 'జరగండి జరగండి' సాంగ్ యూట్యూబ్‌లో 45 మిలియన్ వ్యూస్ కొల్లగొట్టి హిట్‌గా నిలిచింది. ఇటీవల రిలీజ్ చేసిన 'రా మచ్చా మచ్చా' లిరికల్ సాంగ్ కూడా 35 మిలియన్ వ్యూస్‌తో యూట్యూబ్ లో రచ్చ రేపింది. అయితే నవంబర్‌లో ఈ సినిమాకి సంబంధించిన నెక్ట్స్ సాంగ్ ఒక లిరికల్ మెలోడీని విడుదల చేస్తామని మూవీ మేకర్స్ ప్రకటించారు. అయితే గ్రాండ్ విజువల్స్‌తో షూట్ చేసిన ఈ పాటకి అక్షరాలా రూ. 20 కోట్లు ఖర్చయిందట. దీంతో టాలీవుడ్ ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్న కోలీవుడ్ ఫ్యాన్స్ మాత్రం శంకర్ సినిమా అంటే ఇదంతా సర్వసాధారణం అంటున్నారు. మరి 20 కోట్లు ఏంటి.. దీంతో నాలుగు చిన్న సినిమాలు నిర్మించొచ్చు. సినిమా బ్లాక్ బస్టర్ అయితే చాలు అంటున్నారు మెగా అభిమానులు. 'రా మచ్చా మచ్చా..' సాంగ్ విషయానికి వస్తే.. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా రూపుదిద్దుకున్న ఈ సాంగ్‌ను భారతీయ సినీమా చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు.. ఇందులో భాగం అయ్యారు.



# విజయ్ దేవరకొండ తాజా చిత్రం కేరళలో షూటింగ్ పూర్తి

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల కేరళలో ఓ షెడ్యూల్ పూర్తయింది. దీనిని ఉద్దేశించి విజయ్ ఫ్యాన్స్ మీట్‌లో మాట్లాడారు. ప్రకృతి అందాల మధ్య షూట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కేరళలో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ చిత్రం తనకెంతో ప్రత్యేకమన్నారు. ఇది అందరి మనసులకు దగ్గరవుతుందని.. మంచి జ్ఞాపకాల్నిస్తుందన్నారు.'వీడీ 12' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇటీవల దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణ సంస్థ స్పందించింది. 'డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. వచ్చే ఏడాది మార్చి28న ఈ సినిమా విడుదల కానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. 'విధి పిలిచింది.. రక్తపాతం ఎదురుచూస్తోంది.. కొత్త రాజు ఉద్భవిస్తాడు' అంటూ టైటిల్ పోస్టర్‌తోనే ఆసక్తి పెంచిన ఈ చిత్రం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.






# హనుమంతుడిగా రిషబ్ షెట్టి?

## జై హనుమాన్ మూవీపై ఊహాగానాలు

దర్శకుడు ప్రశాంత్ వర్మ పేరు 'హనుమాన్' సినిమా విజయంతో ఒక్కసారిగా మారుమోగింది. అతను తదుపరి సినిమా కూడా 'హనుమాన్' సినిమాకి సీక్వెల్‌గా 'జై హనుమాన్' తీస్తున్నట్టు ప్రకటించారు. అందులో అగ్రనటులు నటిస్తున్నారని వార్తలు బాగా వ్యాప్తి చెందిన విషయం కూడా అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికే బాలీవుడ్ అగ్రనటుల్లో ఒకరైన రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు టాక్ వినిపించింది. మరోవైపు చిరంజీవి, రామ్‌చరణ్, రానా దగ్గుబాటిలలో ఎవరైనా ఒకరు హనుమంతుడి క్యారెక్టర్ చేయనున్నట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే అవన్నీ కేవలం పుకార్లే అని తేలింది. తాజాగా హనుమంతుడి రోల్ కోసం ఒక పాన్ ఇండియన్ స్టార్‌ని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఖరారు చేసినట్లు సమాచారం. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. కోట్లు కలెక్షన్లు రాబట్టింది. పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. కాంతారా సినిమాతో జాతీయ గుర్తింపు పొందిన హీరో రిషబ్ శెట్టి దైవ భక్తి మెండుగా ఉండే ఈ హీరోకి ప్రశాంత్ 'జై హనుమాన్' స్టోరీ నేరేట్ చేసినట్లు సమాచారం. కథ నచ్చిన రిషబ్ హనుమాన్ రోల్ చేయడానికి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతో ఈ క్రేజీ కాంబోపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇది కేవలం ఇండస్ట్రీ లీక్.. అఫిషియల్‌గా ఇంకా అనౌన్స్ మెంట్ చేయాల్సిన అవసరం ఉంది. కాగా హనుమాన్ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన ప్రైమ్ షో కాకుండా మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మించనుండటం విశేషం.ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు యూఎస్, యూకేల్లో జరుగుతున్నట్లు శాండల్‌వుడ్ మీడియా చెబుతోంది. ఈ సినిమా ప్రస్తుతం కుందాపుర తీర ప్రాంతంలో నిర్మించిన భారీ సెట్‌లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్నట్లు తెలిసింది. ఈ పాత్ర కోసం రిషబ్ ఇప్పటికే కళరిపయట్టు, గుర్రపు స్వారీలో కఠిన శిక్షణ తీసుకున్నారు. వచ్చే ఏడాది దక్షిణాది భాషలతోపాటు హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.